పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 97 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 08-7-2026 పేజీలు 12 వెల 5/-

## ప్రధాని మోదీకి ఇండోనేసియా అత్యున్నత పౌర పురస్కారం



**న్యూఢిల్లీ, జులై 7: మీడియా టుడే**
భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ వేదికపై మరో అరుదైన గౌరవం దక్కింది. ఇండోనేసియా దేశం తమ అత్యున్నత పౌర పురస్కారమైన 'బింటాంగ్ ఆదిపూర్ణ రిపబ్లిక్ ఆఫ్ ఇండోనేసియా' అవార్డును ప్రధాని మోదీకి ప్రకటించింది. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, ద్వైపాక్షిక సంబంధాలను బలోపే తం చేయడంలో మోదీ అందించిన విశేష కృషికి గుర్తింపుగా ఇండోనేసియా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఈ అత్యు న్నత పురస్కారాన్ని అధికారికంగా ప్రకటించారు. భారత్-ఇండోనేసియా దేశాల మధ్య చారిత్రక బంధాన్ని కొత్త శిఖరాలకు చేర్చడంలో ప్రధాని మోదీ పోషించిన పాత్రను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల) ప్రయోజనాల కోసం, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో శాంతి భద్రతల కోసం భారత్ అందిస్తున్న సహకారం అమోఘమైనదని ఆయన ప్రశంసించారు.

## 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసు..
## గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు



**అహ్మదాబాద్ జులై 7 మీడియా టుడే**
దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు 2022లో విధించిన శిక్షలను సమర్థిస్తూ 38 మంది దోషులకు ఉరిశిక్షను, మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు మంగళవారం ఖరారు చేసింది.

ఈ కేసులో దాఖలైన అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది 2008, జులై 26న అహ్మదాబాద్‌లో కేవలం 70 నిమిషాల వ్యవధిలో 21 చోట్ల బాంబు దాడులతో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 56 మంది మరణించగా, 246 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 78 మందిపై విచారణ జరగగా, 2022లో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి, 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది ఉరిశిక్ష అమలుకు హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షల నిర్ధారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అల్పేష్ కొగ్జే, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన గుజరాత్ హైకోర్టు ధర్మాసనం గత రెండున్నరేళ్లుగా దాదాపు 248 సార్లు అప్పీళ్లపై విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించింది నిషేధిత ఇండియన్ ముజాహిదీన్ సిమి ఉగ్రవాద సంస్థల కుట్రను ప్రాసిక్యూషన్ నిరూపించగలిగింది. దేశద్రోహం, హత్య నేరాలతో పాటు కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం 'ఉపా' కింద దోషులుగా న్యాయస్థానం తేల్చింది. కాగా, దేశ చరిత్రలోనే ఒకే కేసులో ఇంతపెద్ద సంఖ్యలో (38 మందికి) ఉరిశిక్షలు ఖరారు కావడం ఇదే ప్రథమం.

## కవిత పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు సూచన

- ముందుగా ఈసీకి సమాధానం ఇవ్వండి
- ఇప్పుడే జోక్యం కుదరదు - టీఆర్ఎస్ పేరుపై వివాదం



**న్యూఢిల్లీ, జులై 7 : మీడియా టుడే**
కొత్త రాజకీయ పార్టీ పేరుకు సంబంధించి నెలకొన్న వివాదంపై కల్వకుంట్ల కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తాను ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన' పేరుకు అనుమతి ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ ఆమె పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, ప్రస్తుతం ఎన్నికల సంఘం ప్రక్రియలో జోక్యం చేసుకోవడం సరైంది కాదని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా ముందుగా ఎన్నికల సంఘం లేవనెత్తిన అభ్యంతరాలకు సమాధానం ఇవ్వాలని కవితకు హైకోర్టు సూచించింది. ఎన్నికల సంఘం తన విధుల పరిధిలో నిర్ణయాలు తీసుకుంటున్నందున, ఈ దశలో న్యాయస్థానం జోక్యం చేసుకోవడం ఆ సంస్థ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లే అవుతుందని ధర్మాసనం పేర్కొంది.బీఆర్ఎస్ పాత పేరు 'తెలంగాణ రాష్ట్ర సమితి'కి సంక్షిప్త రూపంగా 'టీఆర్ఎస్' ఇప్పటికే ప్రజల్లో గుర్తింపు పొందిందని ఎన్నికల సంఘం అభిప్రాయ పడింది. అదే సంక్షిప్త నామం కొత్త పార్టీకి కూడా రావడం వల్ల ఓటర్లలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంటూ జూన్ 23న కవితకు నోటీసులు జారీ చేసింది. 15 రోజుల్లోగా మూడు ప్రత్యామ్నాయ పేర్లను సూచించాలని ఆదేశించింది. ఎన్నికల సంఘం జారీ చేసిన ఈ నోటీసులను కవిత హైకోర్టులో సవాలు చేశారు. తాను ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన' పేరుకు అనుమతి ఇవ్వాలని, ఈసీ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోర్టును కోరారు. అయితే ఈ దశలో ఎన్నికల సంఘం నిర్ణయ ప్రక్రియను నిలిపివేయడానికి కోర్టు నిరాకరించింది. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన అనంతరం ఈ ఏడాది ప్రారంభంలో కవిత సొంత రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్‌లో 'తెలంగాణ రక్షణ సేన' పేరుకు ఎన్నికల సంఘం ప్రాథమిక ఆమోదం తెలిపింది. అనంతరం ఈ పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించే ప్రక్రియ చేపట్టింది. 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త నామం గతంలో బీఆర్ఎస్ పాత పేరును పోలి ఉందని పేర్కొంటూ 1,100కు పైగా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందాయి. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న ఈసీ కవితకు వివరణ కోరగా, ముందుగా ఆ ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు సూచించింది. దీంతో ఈ వ్యవహారం ప్రస్తుతం ఎన్నికల సంఘం పరిశీలనలోనే కొనసాగనుంది.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం..

### కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్



**హైదరాబాద్, జులై 7 మీడియా టుడే**
కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ప్రజాభవన్ వేదికగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆనాడే రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ అభ్యంతరం తెలిపిందని.. ఆ కమిటీ నివేదికను కేసీఆర్ తొక్కిపెట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేసీఆర్ తనకు నచ్చినట్లు రిపోర్టు వచ్చేలా బాధ్యతలను వ్యాప్కోస్‌కు అప్పగించారని సీఎం రేవంత్ ఆరోపించారు. రూ.38 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచారని ఆయన విమర్శించారు. నివేదిక మారినా ఆయకట్టు ఏ మాత్రం మారలేదన్నారు. ప్రాజెక్టుపై కొన్ని అపోహలను ప్రతిపక్షం సృష్టించిందని, అవి తప్పని అన్ని ఆధారాలతో సహా చూపించామన్నారు. ఈ మేరకు కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నివేదికను ప్రజల ముందుంచామని రేవంత్ పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా ఆనాడు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును తలపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి ద్వారా తాగు, సాగునీరు, పరిశ్రమలకు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుగా ఆనాడు నామకరణం చేశారని, 16 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. అయితే, మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయని అభ్యంతరాలు వచ్చాయని ఆయన తెలిపారు. ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణ తెలంగాణ వరకు గోదావరి నీటిని తరలించాలని ఆనాడే వైఎస్ఆర్, కాంగ్రెస్ కృషి చేసిందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కమీషన్ల కోసం కేసీఆర్ ప్రాజెక్టు రీడిజైన్ చేశారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ ఇంజనీర్లు కాదని, మానిప్యులేటర్లని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. అబద్ధాలతో మభ్యపెట్టడమే వారిద్దరి నైపుణ్యమని ఎద్దేవా చేశారు. ఆ విషయంలో వారికి వారే సాటి అని ఎద్దేవా చేశారు. మరోవైపు ప్రాజెక్టు అంచనా రూ.1.47 లక్షల కోట్లకు చేరిందని కాగ్ తెలిపిందన్నారు సీఎం. అబద్ధాల రావుల మాటలను నాటి గవర్నర్ నమ్మారని ఆయన చెప్పుకొచ్చారు. డబ్బులు కొల్లగొట్టాలన్న ఆశతో ప్రాజెక్టును ప్రారంభించారని సీఎం రేవంత్ ధ్వజమెత్తారు. పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులను తీసుకొచ్చి మరీ యజ్ఞాలు చేశారని విమర్శించారు. కట్టిన ఏడాదిలోపే మేడిగడ్డ కుంగిపోయిందని, నాటి ప్రాజెక్టు ఏఈనే లోపాలను బయటపెట్టారన్నారు. సమస్యను గుర్తించకపోవడం వల్లే కూలిపోయిందని, 2022లో వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ మునిగిపోయిందన్నారు. 2023 అక్టోబర్‌లో ఆరు పిల్లర్లు కూలిపోయాయని, బ్యారేజీలు, డ్యామ్‌లు కడితే 25 శాతం చొప్పున నింపుతారని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు.

# కృత్రిమ మేధలో తెలంగాణకు ప్రపంచ గుర్తింపు

- బాధ్యతాయుత కృత్రిమ మేధ లక్ష్యం - హైదరాబాద్‌లో అంతర్జాతీయ సదస్సు
- ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యం - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




**హైదరాబాద్, జులై 7 మీడియా టుడే**
కృత్రిమ మేధ రంగంలో తెలంగాణ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలను సమన్వయం చేస్తూ బాధ్యతాయుత కృత్రిమ మేధ ప్రమాణాలను రూపొందిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన రెండు రోజుల హరిత వృద్ధి ఆర్థిక సదస్సును పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కృత్రిమ మేధ అంటే కేవలం గణన వ్యవస్థలు, సమాచార నిల్వ కేంద్రాలు మాత్రమే కాదని, విద్యుత్, నీరు, భూమి, మానవ వనరులు వంటి అంశాలు కూడా కీలకమని అన్నారు. కృత్రిమ మేధను వ్యతిరేకించడం కాదని, అది ఎలా అభివృద్ధి చెందాలో ప్రపంచానికి తెలంగాణ మార్గనిర్దేశం చేస్తోందని స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన వినియోగం, వనరుల బాధ్యతాయుత వినియోగంతో హైదరాబాద్‌ను కృత్రిమ మేధకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. పెట్టుబడులు వస్తూనే స్థానిక ప్రజలకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పరిశ్రమలకు భూమి, నీరు, విద్యుత్ కేటాయించడం మాత్రమే కాకుండా స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ, స్వచ్ఛ ఇంధన వినియోగం, పునర్వినియోగ నీటి వినియోగం తప్పనిసరి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రపంచం కార్బన్ క్రెడిట్ గురించి మాట్లాడుతున్న సమయంలో తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కేంద్రంగా చేసుకున్న "ప్రజల ప్రోత్సాహం" భావనను ముందుకు తీసుకొస్తోందని వివరించారు. సాంకేతికత వ్యవసాయానికి, తాగునీటి అవసరాలకు పోటీగా మారకూడదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా, భాషా అవరోధాలను తొలగించేలా కృత్రిమ మేధను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం, పారదర్శక పాలన, ప్రజాకేంద్రిత అభివృద్ధి విధానాలతో హైదరాబాద్‌ను బాధ్యతాయుత కృత్రిమ మేధకు ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

# మొబైల్ అంగన్వాడి సేవలు ప్రారంభం

### - ఏ చిన్నారి దూరం కాదు - వలస కుటుంబాలకు సేవలు - మంత్రి సీతక్క

**హైదరాబాద్, జులై 7: మీడియా టుడే**
రాష్ట్రంలో అంగన్వాడి సేవలను ప్రతి చిన్నారికి చేరవేసే లక్ష్యంతో ప్రభుత్వం మొబైల్ అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించింది. ఎంసీఆర్ హెచ్ఆర్డీలో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కార్మిక శాఖ మంత్రి వివేక్‌తో కలిసి మొబైల్ అంగన్వాడి వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనం తొలి దశలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఇందిరమ్మ కాలనీలో సేవలు అందించనుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చిన్నారులే దేశ సంపద, భావితరాలకు పునాదని అన్నారు. తెలంగాణ--2047 లక్ష్య సాధనలో నేటి చిన్నారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో నివసించే చిన్నారులు కూడా ప్రభుత్వ సేవలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ మొబైల్ అంగన్వాడి కేంద్రాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు.

వలస కార్మికుల పిల్లలకు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, ప్రీ-స్కూల్ విద్య, తల్లి-శిశు సంక్షేమ సేవలు అందించేందుకు ఈ మొబైల్ కేంద్రాలు ఉపయోగప డతాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ వంటి నగరాలకు ఉపాధి కోసం వచ్చే కుటుంబాల చిన్నారులు అంగన్వాడి సేవలకు దూరం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. మొబైల్ అంగన్వాడి కేంద్రాల్లో సాధారణ అంగన్వాడి కేంద్రాల్లో అందించే అన్ని సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, ఎదుగుదల పర్యవేక్షణ, ప్రీ-స్కూల్ విద్యతో పాటు తల్లి-శిశు సంక్షేమానికి సంబంధించిన సేవలను ఈ వాహనాల ద్వారా నేరుగా ప్రజల వద్దకే తీసుకెళ్తామని చెప్పారు. ఒక్కో మొబైల్ అంగన్వాడి వాహనం దాదాపు పది అంగన్వాడి కేంద్రాలకు సమానంగా సేవలు అందించే సామర్థ్యాన్ని కలిగి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. ఒక్కో వాహనం ద్వారా సుమారు 300 మంది లబ్ధిదారులకు సేవలు అందనున్నాయని వెల్లడించారు. ప్రభుత్వం సేవలను ప్రజల వద్దకే తీసుకెళ్లే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు. చిన్నారి చిరునవ్వే నిజమైన అభివృద్ధికి ప్రతీక అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతి చిన్నారి సమగ్ర అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.



## పరిపాలనలో మరింత పారదర్శకత కోసం వ్యవస్థను పూర్తిస్థాయిలో

# డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 07:** రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ దిశగా సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేసి అవసరమైన మేరకు చట్టాలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి గారు చవీజ=ు=ఱ లోని బోధి పెవిలియన్‌లో ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరే విధంగా #DigitalGovernance అమలు చేయాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 1వ తారీఖున జీతాలు అందించేలా వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని స్పష్టంగా చెప్పారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను డిజిటలైజ్ చేయాలన్నారు.రాష్ట్రంలో దాదాపు 4,800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా, ఇందులో 4,300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చారు. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసినా, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని తెలిపారు.ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌తో ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 1 నుంచి గరిష్ఠంగా 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు.ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరిగినప్పటికీ సమయానికి ఉద్యోగులకు జీతాలు చెల్లించని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిపై పూర్తిస్థాయిలో కసరత్తు చేసేందుకు వీలుగా ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. ఈ కమిటీ 100 రోజుల్లో నివేదిక సమర్పించి ఈ అంశాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు.హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిటలైజ్ చేయాలని సూచించారు. నిరంతరం మానిటరింగ్ చేసేందుకు ఆర్థిక శాఖ విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు.ఈ సమావేశంలో ఎంపీ వెంనరేందర్ రెడ్డి , సలహాదారు కె. రామకృష్ణారావు,తెలంగాణ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సంజయ్ జాజు , హీూడఖణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, హెచ్ఆర్‌డీ వైస్ చైర్మన్ శాంతి కుమారి గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 32 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం

**సామాజిక న్యాయ పోరాటానికి మరో మైలురాయి**

**జాబితాపూర్‌లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**- నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**

**జగిత్యాల రూరల్ మీడియా టుడే- జూలై 7** సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనే లక్ష్యంగా మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటం సాగిస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా జగిత్యాల జిల్లా ఇంచార్జ్ నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, సామాజిక చైతన్య కార్యక్రమాలు, ఉద్యమ స్ఫూర్తిని చాటే సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ, 1994 జూలై 7న కేవలం 13 మంది యువకులతో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఎదిగిందన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన సుదీర్ఘ పోరాటం వల్ల ఎస్సీ ఉపవర్గీకరణ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందని పేర్కొన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు అన్ని ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన సమానంగా అందాలనే లక్ష్యంతో ప్రారంభమైన "మాదిగ దండోరా" ఉద్యమం సామాజిక న్యాయ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిందన్నారు. సుప్రీం కోర్టు ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు అధికారం కల్పిస్తూ ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ఎమ్మార్పీఎస్ ఉద్యమ విజయానికి నిదర్శనమని తెలిపారు.రిజర్వేషన్ల అంశంతో పాటు పేద చిన్నారుల ఉచిత గుండె శస్త్రచికిత్సలు, వికలాంగుల హక్కులు, పేదల సంక్షేమం వంటి అనేక ప్రజా సమస్యలపై కూడా ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడిందని గుర్తు చేశారు. సమాజ సేవలో విశిష్ట కృషికి గుర్తింపుగా మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రదానం చేయడం ఉద్యమానికి లభించిన గౌరవమన్నారు.ఈ ఏడాది "గో టు విలేజ్" కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువతలో విద్య, ఉపాధి, రాజకీయ చైతన్యం పెంపొందించడం, సామాజిక న్యాయం సాధనలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ఫలాలు త్వరితగతిన అమలయ్యే వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ పరమల సుమలత మల్లేష్, సట్టా నరసయ్య, సట్ట శేఖర్, నీలం గంగారం, ఈదుల రాములు, నక్క లక్ష్మణ్, నలవాల గంగారం, నక్క నచ్చాయా తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

**ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి :: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**




**జగిత్యాల / బీర్ పూర్, సారంగాపూర్- మీడియా టుడే జూలై 7**

జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బీర్‌పూర్ మండలంలోని చిన్న కొల్వాయి, తాళ్ల ధర్మారం, తుంగూరు గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల్లోని వంట గదులు, ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని, పాఠశాలల్లో నిర్మిస్తున్న వంట గదులు అన్ని సౌకర్యాలతో పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అనంతరం సారంగాపూర్ మండలంలోని నాగపుగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (Special Intensive Revision) నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు నమోదు అయ్యేలా విస్తృత అవగాహన కల్పించాలని, దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఈఈ (పీఆర్) లక్ష్మణరావు, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, బి.ఎల్.వో లు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంసి పరిధిలోని మణికొండ వార్డు నెం.127 సరిహద్దులలో ఉన్న వ్యత్యాసాన్ని సరిచేసి సమర్థవంతమైన పౌర పరిపాలనను నిర్ధారించవలెనని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ కు విజ్ఞప్తి


**ధూళిపాళ సీతారాం అధ్యక్షులు పంచవటి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(RWA),వ్యవస్థాపక అధ్యక్షులు ది సిటిజన్స్ కౌన్సిల్**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 07:** మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ సర్ నమస్కారం.సిఎంసి పరిధిలోని మణికొండ వార్డు నెం. 127కు సంబంధించిన సరిహద్దు వ్యత్యాసం (Boundary Discrepancy) అనేక సంవత్సరాలుగా పరిష్కారం కాకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనివల్ల పారిశుద్ధ్యం సహా పలు మున్సిపల్ సేవల అందజేతలో అయోమయం ఏర్పడి సమర్థవంతమైన పౌర పరిపాలన దెబ్బతింటోంది. ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మున్సిపల్ పునర్వ్యవస్థీకరణకు ముందు మొత్తం పంచవటి కాలనీ అప్పటి మణికొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉండేది. అనంతరం అదే ప్రాంతం అప్పటి మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌లో కూడా సంబంధిత సరిహద్దులు స్పష్టంగా పేర్కొనబడ్డాయి. అయితే ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అమలవుతున్న సరిహద్దులు గెజిట్‌లో పేర్కొన్న విధంగా లేకపోవడంతో అనవసర పరిపాలనా గందరగోళం నెలకొంది.పంచవటి కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ముందుగా మణికొండ గ్రామ పంచాయతీకి, అనంతరం మణికొండ మున్సిపాలిటీకి, ప్రస్తుతం డిప్యూటీ కమీషనర్ నార్సింగి కార్యాలయం కు క్రమం తప్పకుండా ఆస్తి పన్నులు చెల్లిస్తున్నారు. ఒకే మున్సిపల్ సంస్థ పన్నులు వసూలు చేస్తున్నప్పుడు, పరిష్కారం కాని సరిహద్దు సమస్య కారణంగా పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక పౌర సేవల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడం సమంజసం కాదు.ఈ సరిహద్దు నిర్ధారణలో ఏవైనా లోపాలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన సవరణలు చేయించడం సంబంధిత అధికారుల బాధ్యత. ప్రజల పన్నుల ద్వారా జీతాలు పొందుతున్న అధికారులు తమ విధులను నిర్వర్తించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. పరిపాలనా లోపాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదు.ఈ విషయాన్ని వార్డు నెం. 127 సందర్శన సందర్భంగా కమిషనర్ గుమ్మల్ల శ్రీజన మేడం దృష్టికి కూడా తీసుకువెళ్లాం. అయినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి సరిదిద్దే చర్యలు చేపట్టలేదు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యూర్ (జఖ=జు)ప్రాంతాన్ని సింగపూర్, టోక్యో, న్యూయార్క్ వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడే విధంగా అభివృద్ధి చేయాలనే దూరదృష్టితో ముందుకు సాగుతున్నారు. అలాంటి లక్ష్యం సాకారం కావాలంటే క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పౌర సమస్యలను వెంటనే పరిష్కరించడం, ప్రభుత్వ జోక్యం అవసరమైన అంశాలను సంబంధిత అధికారులు సమర్థవంతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం అత్యంత అవసరం. ప్రస్తుతం ఉన్న ఈ సమస్య విధాన రూపకల్పనకు, క్షేత్రస్థాయి అమలుకు మధ్య ఉన్న అంతరాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. అందువల్ల, గెజిట్‌లో ప్రకటించిన సరిహద్దులను పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, మణికొండ వార్డు నెం. 127లో ఉన్న సరిహద్దు వ్యత్యాసాన్ని సరిచేయడానికి తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. తద్వారా స్థానిక ప్రజలకు పారిశుద్ధ్యం సహా అన్ని మున్సిపల్ సేవలు ఎటువంటి పరిపాలనా గందరగోళం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.మీ పరిశీలనార్థం సంబంధిత గెజిట్ నోటిఫికేషన్ ప్రతిని జతపరచడం జరిగింది.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ దీర్ఘకాలిక సమస్యను మీ వ్యక్తిగత చొరవతో త్వరితగతిన పరిష్కరించవలసిందిగా వినయపూర్వకంగా కోరుతున్నాను.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మరియు జానారెడ్డి

**త్రిపురారం మండలంనల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**



మిర్యాలగూడ బండి కన్వెన్షన్ నందు నాగార్జునసాగర్ నియోజకవర్గం,త్రిపురారం మండలం,పెద్ద దేవులపల్లి గ్రామ వాస్తవ్యులు మాజీ మార్కెట్ చైర్మన్, బోనుతుల నరేందర్ గారి కుమారుడు వివాహ రిసెప్షన్ మహోత్సవానికి కాంగ్రెస్ సీనియర్ లీడర్ కుందూరు జానారెడ్డి గారితో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు.ఎమ్మెల్సీ గారితో పాటు మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్,పెద్దదేవులపల్లి గ్రామ సర్పంచ్,వెంకన్న యాదవ్,వైన్స్ ప్రసాద్,బిక్షా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# పేద రోగుల నేస్తం CMRF: KLR*

**పార్టీలో జాయిన్ అయిన జర్నలిస్ట్ శ్రీకాంత్**


**కాలనీల్లో సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక బడ్జెట్**

**తుక్కుగూడ కార్యాలయంలో కిచ్చెన్నతో పలువురు భేటీ**



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 7 న్యూస్,** పేద రోగులకు ఆపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో నేదునూరు సహా పలు గ్రామాల ప్రజలకు జవీ=ఖీ చెక్కులను అందజేశారు.నాగారం గ్రామానికి సీనియర్ జర్నలిస్ట్ చిక్కరి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కు మూడు రంగుల కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు KLR.బడంగ్ పేట, అల్మాస్ గూడ సహా పలు ప్రాంతాల్లోని కాలనీల సమస్యలు పరిష్కరించాలని సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కిచ్చెన్నగారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాలనీల్లో సమస్యల పరిష్కరం కోసం రూ.30కోట్లు ప్రభుత్వ నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా పలువురు నాయకులు, పలు సంఘాల నేతలు ఖూ= కలిశారు. వివిధ సమస్యలపై చర్చించారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ - ప్రజలకు విజ్ఞప్తి





**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 7 న్యూస్,** ప్రజలందరికీ నమస్కారం ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. అందువల్ల ప్రతి అర్హులైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాను తప్పనిసరిగా పరిశీలించండి.ఈ ప్రత్యేక సవరణలో చేయాల్సినవి:? 1. కొత్త ఓటు నమోదు2002 సంవత్సరం లేదా అంతకంటే ముందు జన్మించి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడు కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకోండి. 2. వివరాల సవరణపేరు, చిరునామా, వయస్సు, ఫోటో లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోండి. 3. ఓటరు జాబితా పరిశీలనమీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పకుండా ధృవీకరించుకోండి. ప్రతి అర్హుడికి ఓటు -- ప్రతి ఓటుకు విలువ.మీ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి కూడా ఈ సమాచారాన్ని తెలియజేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం. సిల్వేరి సాంబశివ బాలాపూర్ 62వ డివిజన్

# తెలంగాణ సంపన్న రాష్ట్రమే: KLR

**ప్రపంచబ్యాంకు నివేదికపై కిచ్చెన్న హర్షం**

**తెలంగాణ సహా దేశంలో 5రాష్ట్రాలు అగ్రస్థానం**



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 7 న్యూస్,** ప్రపంచ బ్యాంకు నివేదిక ఎగువ మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలో "తెలంగాణ సంపన్న' రాష్ట్రంగా ప్రకటించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.దేశంలో 5 రాష్ట్రాలు మాత్రమే అగ్రస్థానంలో నిలవగా... అట్టడుగు స్థానంలో బిహార్, యూపీ, జార్ఖండ్ నిలిచాయి.దేశ తలసరి ఆదాయం కంటే తెలంగాణ ఆదాయమే ఎక్కువగా ఉందని ఖూ= తెలిపారు. భారత్ తలసరి ఆదాయం రూ.2.63 లక్షలు ఉంటే మన రాష్ట్ర ఆదాయం రూ.5.15 లక్షలుగా ఉందని చెప్పారు.ఎగువ మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణకు అగ్రస్థానం దక్కటం రాష్ట్ర ప్రజలకు ఇది గర్వకారణమని లక్ష్మారెడ్డి అన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదికలో ఢిల్లీ, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు ఎగువ మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలో చోటు దక్కింది.

## ఈ హెచ్ ఎస్ ట్రస్టులో విశ్రాంత ఉద్యోగుల సంఘానికి స్థానం కల్పించడం పట్ల హర్షం



**నడిగూడెం,జూలై 07(మీడియా టుడే)-:** ఘనంగా విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు కాగిత రామచంద్రపురం గ్రామవాసి పూర్వ ఉపాధ్యాయ ఉద్యమ నేత, సీనియర్ పెన్షనర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు గారికి, మరియు అదే గ్రామస్తురాలు ఫ్యామిలీ పెన్షనర్ సోంపంగు నాగమ్మ గారికి వారి వారి జన్మదినోత్సవాల సందర్భంగా పట్టు శాలవాలతో సన్మానించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు యం. డి. ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ,ఈ. హెచ్. ఎస్. ట్రస్టులో తమ సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పేరి వెంకట్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, మండల కార్యదర్శి లావూరి బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షులు అలుగుబెల్లి అప్పారెడ్డి, సీనియర్ పెన్షనర్లు,రిటైర్డ్ మండల విద్యాధికారి టి రంగారెడ్డి, జి రామయ్య పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు



**మీడియా టుడే అచ్చంపేట (జూలై 7):** అచ్చంపేట పట్టణం చెందిన ఆర్ కావ్య శ్రీ, ఐఐటి బాసరలో సీటు వచ్చింది, ఆమెకు 600 మార్కులకు గాను 562 మార్కులు వచ్చాయి, ఆమె కుటుంబానికి చెందిన ఆమె తల్లిదండ్రులు అచ్చంపేట పట్టణంలోని ఒక్క టిఫిన్ సెంటర్లో పనిచేస్తారు. అది తెలుసుకున్న పబ్లిక్ క్లబ్ కార్యవర్గం ఆమెకు శాలువాతో సత్కరించి 18 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు, ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు అంగరేకుల బిక్షపతి, ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్ ప్రధాన కార్యదర్శి మన్ను పటేల్, కోశాధికారి పోకల ప్రవీణ్, మరియు వై శ్రీనివాసులు, కేతపల్లి వెంకటేష్, దశరథం, కటకం ప్రకాష్, పోలా శీను, ఆంజనేయులు, వెంకటేష్, రమేష్, రవి, శివ, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
బుధవారం, జూలై 8, 2026

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 7:**



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలనలో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి రెండు చెక్కులను బద్దం బాల్ రెడ్డి కి 63,000/ కొడె సుజాత 23,000/- రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ ఉపసర్పంచ్ జానా సత్యనారాయణలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం బాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్ గౌడ్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి, పాలకవర్గ సభ్యులు అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు, బింగి లావణ్య రమేష్, కాంగ్రెస్ పార్టీ పెద్దలు, వనం శ్రీశైలం గౌడ్, దొనకొండ శ్రీనివాస్, జెరిపోతుల బాలయ్య కుశంగల దశరథ,అంకర్ల అశోక్, ఈసారపు రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ నెంబర్ 165 ను హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పర్యవేక్షణ

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే**



గురువారం నుండి ప్రారంభమైన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ( సర్ )లో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని వార్డులలో బిఎల్ఓ లు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పరిశీలించారు.అనంతరం చైర్మన్ గారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుండి జూలై నెల 24 వరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ఎన్యూమరేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా బిఎల్వోలు, సూపర్వైజర్లు ఇంటింటికి వచ్చి ఓటరు ఎన్యూమరేషన్ ఫామ్స్ ఇవ్వడం జరిగింది.ఇందులో పూర్తి వివరాలను నమోదు చేసి అవసరమైన డాక్యుమెంట్లను జతపరచి ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. 2022 లో నిర్వహించిన సవరణ కార్యక్రమం ఆధారంగా తీసుకొని మ్యాపింగ్ చేయడం జరిగిందని, మ్యాపింగ్ కాని వారి వివరాలు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఎక్కడ నివాసం ఉంటే అక్కడ ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం హాలియా మున్సిపాలిటీలోనీ ౹ా .ా.నెంబర్ 165 ను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, బి ఎల్ ఓలు, ఓటర్లు పాల్గొనడం జరిగింది.

## అచ్చంపేట పట్టణంలో ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 7):**



అచ్చంపేట పట్టణంలో పబ్లిక్ క్లబ్, అచ్చంపేట మరియు శ్రీ మహాలక్ష్మి మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు.ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి నిపుణులైన వైద్యుల ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు కూడానిర్వహించబ డనున్నాయని.ఈ అవకాశాన్ని అచ్చంపేట పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కోరారు. పబ్లిక్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, గోపాల్ రెడ్డి, అంతటి మల్లేష్,పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి, ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మన్ను పటేల్, కోశాధికారి పోకల ప్రవీణ్, వై శ్రీనివాసులు, కటకం భాస్కర్, కేతపల్లి వెంకటేష్, ఆకుల శీను, ఆంజనేయులు, రవి, పట్టణ పుర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 7:**



యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కళ్లెం పాపిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం కోదండరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అనంతరం మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,డా బి.ఆర్. అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,కళ్లెం పాపిరెడ్డి వంటి మహనీయులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.వారి ఆశయాలు విలువలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాసేవ పట్ల వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ కమిటీ సభ్యుడిగా నియమితులైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి టీఆర్పీ రాష్ట్ర నాయకుల ఘన సన్మానం

**మీడియా టుడే, జూలై 07/ఆలేరు ఆర్సీ:**



వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి సభ్యుడిగా అవకాశం కల్పించిన నేపథ్యంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కులు,సంక్షేమం, రాజ్యాధికారం కోసం నిరంతరం పోరాడుతున్న తీన్మార్ మల్లన్నకి ఈ బాధ్యత దక్కడం బీసీ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. బీసీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా కమిటీలో సమర్థవంతంగా పనిచేస్తారనే పూర్తి విశ్వాసం తమకు ఉందని అన్నారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతర కృషి చేస్తున్న మల్లన్న ఈ కమిటీలోనూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి బీసీల సంక్షేమానికి మరింత బలమైన స్వరం అవుతారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కోశాధికారి కొక్కలకొండ మనోజ్, ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదెలు యాదవ్,మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజాగౌడ్, రాష్ట్ర నాయకులు సుతారపు రంగన్న పాల్గొన్నారు.

## ఈరోజు నడిగూడెం మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవం

**గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది**

**నడిగూడెం, జూలై 07 (మీడియా టుడే )-:**



ఎం ఆర్ పి ఎస్ నడిగూడెం మండలం అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు , ఎం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జ్ పాతకోట్ల నాగరాజు మాదిగ, ఏపూరి పర్వతాలు పాతకోట్ల శ్రీనివాస్ , మాట్లాడుతూ,వర్గీకరణ ఫలాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని అన్నారు గత 32 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం అలుపెరుగని ఉద్యమం చేస్తూ ఏబిసిడి వర్గీకరణ సాధించిన యోధుడు, వికలాంగుల ఆత్మగౌరవం, గుండెజబ్బుల ఆరోగ్య శ్రీ ప్రదాత, గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సూర్యాపేట జిల్లా కన్వీనర్ పండిట్ నవీన్ కుమార్, ఎం ఆర్ పి ఎస్ నడిగూడెం గ్రామ అధ్యక్షులు దున్న వంశీ, వేణుగోపాలపురం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గంటేపంగు నమ్రుత్, నాగవరపు దయాకర్, గోపి, చరణ్, సిద్దు, అఖిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 7:**



యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా 57 మంది లబ్ధిదారులకు మొత్తం ?57,06,612/- విలువైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసాగా ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు సకాలంలో అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి పట్టణ, మండల,గ్రామాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదిత రులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ




**మీడియా టుడే, జూలై07/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడా ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆడపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీ ఎస్ 30 సంవత్సరాల పోరాటంలో జాతికి ఎనలేని సేవలందిస్తూ ఏబిసిడి వర్గీకరణ చేయడం జరిగింది.అన్ని కులాలకు హక్కులను కల్పిస్తూ వితంతు వృద్ధాప్య పెన్షన్లు పెంపుకు కృషి చేసిన వ్యక్తి మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్నీ పురస్కరించుకుని ముత్తిరెడ్డిగూడెంలో కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం ప్రైమరీ స్కూల్ పిల్లలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చాడమాజీ సర్పంచ్ ముస్తాల సుదర్శన్ మాదిగ,చాడ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ, ముత్తిరెడ్డిగూడెం అధ్యక్షులు చిట్టిగల ఉప్పలయ్య మాదిగ, మండల నాయకులు బొట్ల నవీన్ , బొట్ల రమేష్,గౌడ సంఘం నాయకులు ఈరగాని శ్రీనివాస్ గౌడ్ , బీసీ వీహెచ్పీఎస్ నాయకులు మండల కన్వీనర్ ఎండి ఉస్మాన్ ,రాములు,గుర్రాల రవి,ఆలకుంట్ల శేఖర్,గంధమల్ల నరసింహ,గంధమల్ల పాండు, ఆడపు మహేష్,కడమంచి బాల నరసింహ్,గంధమల అబ్రహం, గజ్జల స్వామి,ముస్తాల శ్రీకాంత్, చిట్టిగల చరణ్,ఆడేపు ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి కన్నుమూత

**మీడియా టుడే, జూలై 07/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహ రెడ్డి కన్నుమూసారు. హైదరాబాద్‌లో కుమార్తె నివాసంలో మంగళవారం తుదిశ్వాస విడిచారు.బుధవారం స్వగ్రామం బ్రాహ్మణపల్లిలో అంత్యక్రియలు జరుగుననీ అన్నారు.కొమ్మిడి నరసింహ రెడ్డి 1943 సెప్టెంబర్ 10న బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లిలో జన్మించారు. వారు 1962 నుంచి 1970 వరకు బ్రాహ్మణపల్లి సర్పంచ్‌గా సేవలు అందించారు.1969 తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ పోరాట సమితి భువనగిరి తాలూకా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.1978లో కాంగ్రెస్ పార్టీ తరఫున భువనగిరి ఎమ్మెల్యేగా తొలి విజయం సాధించారు.1983లో ఎన్టీఆర్ ప్రభంజనంలోనూ రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపు సాధించారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో ఆర్థిక ఇబ్బందులతో స్వచ్ఛందంగా పోటీకి దూరంగా ఉన్నారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా సొంత ఇల్లు, సొంత కారు లేని నాయకుడు నరసింహ రెడ్డి.సాధారణ బజాజ్ చేతక్ స్కూటర్‌పైనే ప్రజల మధ్య తిరిగిన ప్రజానేత.తన వాటా భూమిలో 300 ఎకరాల సాగుభూమిని పేదలకు పంచిన భూదాన యోధుడు.దళితులకు భూములు ఇచ్చి ప్రత్యేక కాలనీ ఏర్పాటు సహకారం అందచేశారు.సీలింగ్ చట్టం ప్రకారం 80 ఎకరాలు ప్రభుత్వానికి అప్పగించారు. ప్రజలు ప్రేమతో “భూదాన్ రెడ్డి”గా గుర్తింపు సాధించినాడు. భువనగిరి, ఆలేరు ప్రాంతాలకు సాగునీరు కోసం ఇచ్ఛంపల్లి బ్యారేజీ ఉద్యమం చేశారు. గోదావరి జలాలను మూసీకి మళ్లించే ప్రణాళికపై నిరంతర ప్రచారం నిర్వహించారు.లక్ష ఎకరాలను సస్యశ్యామలం చేసే బ్లూప్రింట్ రూపొందించిన దూరదృష్టి నాయకుడు.మూసీ నది కాలుష్య నిర్మూలన కోసం జీవితాంతం పోరాటం చేసిన వ్యక్తి.బీబీనగర్ నిమ్స్ ఏర్పాటు కోసం 2013లో ఆమరణ నిరాహార దీక్ష.

**ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాట యోధుడిగా గుర్తింపు.**

మిగిలిన భూమిని విక్రయించి పిల్లలకు ఉన్నత విద్యను అందిచాలి.బొల్లేపల్లి కాలువలో భూమి కోల్పోయినా పరిహారం కోసం చివరి వరకు పోరాటం భార్య సుకన్యమ్మ రెండేళ్ల క్రితం మృతి.ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కుటుంబ సభ్యులు నిరాడంబర జీవనం, నిష్కల్మష రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన కొమ్మిడి నరసింహారెడ్డి,భువనగిరి రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ప్రజానాయకుడు కొమ్మిడి నరసింహ రెడ్డి.

## ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**మీడియా టుడే, జూలై07/ఆలేరు ఆర్సీ:**



తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి వికలాంగుల ఆత్మబంధువు వృద్ధుల పెద్దకొడుకు వితంతువుల తోబుట్టువు మాదిగ జాతి ఆరాధ్య దైవం మాదిగ జాతికి పద్మశ్రీ పురస్కారం అందించిన ఎస్సి రిజర్వేషన్ల సమాన పంపిణీ పితామహుడు అభినవ్ అంబెద్కర్ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంద శంకర్ మాదిగ మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో 32 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ పోరాటం తెలుగు నేల మీద ఈదుముడిలో పుట్టింది మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించింది 32 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆదరాభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం.అందరికన్నా అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుందనే డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనది.మాదిగ మరియు ఉపకులాల్లో ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవానికి నాంది పలికింది మాదిగ,మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి అణచివేతకు గురైన కులాల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం. ఎక్కడైతే మాదిగలు అవమానించబడ్డారో, ఎక్కడైతే నిందించబడ్డారో,ఎక్కడైతే ఆత్మగౌరవం కోల్పోయారో, కోల్పోయిన చోటనే తిరిగి మందకృష్ణ మాదిగ ఆత్మగౌరవాన్ని హక్కుల్ని మాదిగ జాతికి తలెత్తుకునే విధంగా భారతదేశంలో ఉద్యమాలు నడిపినాడు మంద కృష్ణ మాదిగ. మానవత దృక్పథంతో మానవత వాదిగా నడిపిన ఎమ్మార్పీఎస్ ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం మంద కృష్ణ మాదిగ పొందడం మాదిగ జాతికి దక్కిన గొప్ప అరుదైన పద్మశ్రీ పురస్కారం.ఎస్సీ వర్గీకరణ సాధించాడు వెయ్యి యేండ్ల బంగారు భవిష్యత్తు మాదిగ జాతికి అందించారు మందకృష్ణ మాదిగ.సామాజిక న్యాయమే మా గమ్యస్థానం,రాజ్యాధికారం సాధించడమే మా అంతిమ లక్ష్యం మని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బూడిద జానీ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మి నారాయణ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ఉప అధ్యక్షులు గోపి నాగరాజు మాదిగ,ఎంఈఎఫ్ జిల్లా నాయకులు గాయపాక నర్సింగ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బూడిద సింహాద్రి మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జనపాల మారయ్య మాదిగ,పోచమ్మ మాదిగ,బిసి సంగం నాయకులు గణేష్, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## సి.సి ప్రహరీ నిర్మాణం కు సామాగ్రి సమ కూర్చిన కౌన్సిలర్

**జగిత్యాల మీడియా టుడే - జూలై 7**



లింగంపేట లోని ఉడుగుల పోచమ్మ ఆలయం వద్ద ఎఎ ప్రహరీ నిర్మాణం కొరకు 13వ వార్డు కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్ గారు రైల్వే కాంట్రాక్టర్ శ్రీ ఓంప్రకాష్ గారిని సంప్రదించి అవసరమైన కంకర సమకూర్చారు. జేసీబీ నీ కౌన్సిలర్ సమకూర్చారు. ట్రాక్టర్లు పోచంపల్లి రమేష్, మద్దిపడిగే సహదేవ్, సిరికొండ చిరంజీవి పంపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ గారు, మొండయ్య గారు ,సిరికొండ రవి, ఒడ్డాటి శేఖర్, మామిడిపల్లి సురేష్, కన్నపురపు రవి, సిరికొండ శ్రీనివాస్, బుయ్య నరేందర్, గంగాధర్, ఆరెల్లి అంజయ్య, సిరికొండ ప్రవీణ్ , నందు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల ఆరోగ్యమే విధి నిర్వహణకు, కుటుంబ సంక్షేమానికి బలమైన పునాది

**- జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**జగిత్యాల మీడియా టుడే- జూలై 7**




జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, అధికారుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబానికి, సమాజానికి, పోలీసు శాఖకు మరింత సమర్థవంతంగా సేవలందించగలరన్నారు.జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు అధికారులకు సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించి, వ్యాధి నివారణ లక్ష్యంగా జగిత్యాల పట్టణంలోని ఐఎంఏ (×హీూ) హాల్‌లో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈసందర్భంగా మహిళా పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, మహిళా పోలీసు సిబ్బంది కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలోనూ విశేష సేవలందిస్తున్నారని అన్నారు. అలాంటి మహిళా సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరన్నారు.మహిళా పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈఅవగాహన,వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.సర్వైకల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో ఒకటని, అయితే సరైన సమయంలో న్రూఎ వ్యాక్సిన్ తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని చాలావరకు నివారించవచ్చని తెలిపారు.మహిళలు ఆరోగ్యానికి సంబంధించిన ఎలాంటి సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.పోలీసు శాఖలో సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఈసందర్భంగా వైద్య నిపుణులు సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలు, వ్యాధి నివారణ మార్గాలు, న్రూఎ వ్యాక్సిన్ ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరంపై మహిళా పోలీసు సిబ్బందికి వివరించారు. అనంతరం అర్హులైన మహిళా పోలీసు సిబ్బందికి సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ అందజేశారు.ఈకార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, డా. పద్మిని, డా. జి. శ్రీలత, డా. మంగాదేవి, డా. అరుణ, డా. జయంతి, ఐఎంఏ అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్.ఐ లు గీత, సుప్రియ వైద్య సిబ్బంది, మహిళా పోలీసు అధికారులు, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో డివైఎఫ్ఐ3వ మహాసభ

**మీడియా టుడే, జూలై07/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ నందు డివైఎఫ్ఐ ఆలేరు పట్టణ 3వ మహాసభ జరిగింది.మహాసభకు ముందు డివైఎఫ్ఐ ఆలేరు పట్టణ మాజీ కార్యదర్శి బోనగిరి గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు. మహాసభలో డివైఎఫ్ఐ మాజీ ఆలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ ఇక్బాల్, మొరిగాడి రమేష్ పాల్గొని ప్రసంగించారు. డివైఎఫ్ఐ ఆలేరు పట్టణ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా యాసారపు ప్రసాద్,మోరిగాడి పృధ్వి ఎన్నికయ్యారు.మహాసభలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ్, చెన్న రాజేష్, ప్రశాంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభం

## -సీపీ గౌష్ ఆలం




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 07 :** తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో 3వ జోనల్ లెవల్ పోలీస్ డ్యూటీ మీట్--2026 జూలై మంగళవారం, బుధ వారం కరీంనగర్ పోలీస్ కమిష నరేట్‌లో నిర్వహిం చబడుతున్నాయని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. ఈ డ్యూటీ మీట్‌లో జోన్-3 పరిధిలోని కరీంనగర్, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన మొత్తం 91 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారన్నారు. యూనిట్ వారీగా కరీంనగర్ నుంచి 24 మంది, సిద్ధిపేట నుంచి 19 మంది, రాజన్న సిరిసిల్ల నుంచి 21 మంది, కామారెడ్డి నుంచి 13 మంది, మెదక్ నుంచి 14 మంది హాజరవుతున్నారని తెలిపారు. ఈ డ్యూటీ మీట్ పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సమర్థవంతమైన సేవల అందింపులో మరింత నైపుణ్యం సాధించేందుకు వేదికగా నిలవనుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శాస్త్రీయ దర్యాప్తు యాంటీ సబోటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్ పోటీలు, కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అంశాల్లో పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మల్టీ జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారని సీపీ తెలిపారు. పోటీల్లో విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాల ప్రకారం బంగారు పతక విజేతలకు రూ. 3 లక్షలు, మూడు అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్లు, వెండి పతక విజేతలకు రూ. 2 లక్షలు, రెండు అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్లు, కాంస్య పతక విజేతలకు రూ. 1 లక్ష, ఒక అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్ అందజేయబడతాయి. అలాగే జట్టు విజేతలకు నగదు ప్రోత్సాహకాలు కూడా అందజేయనున్నారని అన్నారు. ఈ డ్యూటీ మీట్‌ను కేవలం పోటీగా కాకుండా వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశంగా భావించి, క్రమశిక్షణ, అంకితభావం, సేవా తత్వంతో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఈ డ్యూటీ మీట్ ద్వారా పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, సమన్వయం మరింత బలోపేతమై ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్ జి, వేణుగోపాల్, వెంకటస్వామి, ఇతర జిల్లాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అణు నిర్మాణాల గణిత నమూనాపై పరిశోధనకు పీహెచ్.డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 7 :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని జైనా ప్రణవి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'టోపోలాజికల్ సూచికలను ఉపయోగించి అణు నిర్మాణాల గణిత నమూనా రూపకల్పన: గ్రాఫ్ సైద్ధాంతిక విధానం'పై ఆమె పూర్తి స్థాయి పరిశోధక విద్యార్థిగా అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె. విజయశేఖర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, గణనపరంగా అధిక శ్రమతో కూడిన క్వాంటం-రసాయన పద్ధతులపై ఆధారపడకుండా, అణు నిర్మాణాలకు నమూనా రూపొందించడానికి, వాటి భౌతిక, రసాయన ధర్మాలను కచ్చితంగా అంచనా వేయడానికి గ్రాఫ్ సిద్ధాంతం యొక్క అనువర్తనాన్ని అన్వేషిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, అలిఫాటిక్ కీటోన్లు, కొవ్వు ఆమ్లాలు, క్యాన్సర్ నిరోధక సమ్మేళనాలతో సహా వివిధ రకాల అణువులను విశ్లేషించడానికి టోపోలాజికల్ సూచికల ఆధారంగా గణిత నమూనాలను అభివృద్ధి చేసిందన్నారు. ఈ నమూనాలు బాష్పీభవన స్థానం, ద్రవీభవన స్థానం, మోలార్ ఘనపరిమాణం, ఎంథాల్పీ, పోలరైజేషన్ వంటి కీలక అణు ధర్మాలను అధిక కచ్చితత్వంతో విజయవంతంగా అంచనా వేసినట్టు తెలిపారు. ఈ అధ్యయనం గ్రాఫ్ సిద్ధాంతాన్ని మాలిక్యులర్ మోడలింగ్ కోసం ఒక సరళమైన, నమ్మదగిన, గణనపరంగా సమర్థవంతమైన విధానంగా రుజువు చేస్తుందన్నారు. ఇది కంప్యూటేషనల్ కెమిస్ట్రీ, ఫార్మాస్యూటికల్ పరిశోధన, మెటీరియల్స్ సైన్స్, ఔషధ ఆవిష్కరణలో ముఖ్యమైన అనువర్తనాలను అందిస్తుందని తెలిపారు. ఇది గ్రాఫ్ సిద్ధాంతం, మాలిక్యులర్ సైన్స్ మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడం ద్వారా అభివృద్ధి చెందుతున్న గణిత రసాయన శాస్త్ర రంగాన్ని కూడా బలపరుస్తుందన్నారు. అదే సమయంలో, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ ను ఏకీకృతం చేసే భవిష్యత్తు పరిశోధనలకు బలమైన పునాదిని అందిస్తుందని వివరించారు. డాక్టర్ ప్రణవి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం

**సామాజిక ఉద్యమాలకు నిలయం ఎమ్మార్పియస్ - మాదిగ దండోరా**

**సమాజంలో రుగ్మతలపై అలుపెరుగనిపోరాటం - చేస్తున్న ఉద్యమ నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**

**ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**మీడియా టుడే, జూలై07/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. పండ్లు, మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో 32 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని తెలుగు నేల మీద ఈదుముడిలో పుట్టింది. మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించింది. 32 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అందరికన్నా అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుందనే డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనదని మాదిగ మరియు ఉపకులాల్లో ఆత్మస్థైర్యం నింపి ఆత్మగౌరవానికి నాంది పలికిందని మాదిగ మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి అణచివేతకు గురైన కులాల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమమని అన్నారు. ఎక్కడైతే మాదిగలు అవమానించబడ్డారో, ఎక్కడైతే నిందించబడ్డారో ఎక్కడైతే ఆత్మగౌరవం కోల్పోయారో కోల్పోయిన చోటనే తిరిగి మంద కృష్ణ మాదిగ ఆత్మగౌరవాన్ని హక్కుల్ని మాదిగ జాతికి తలెత్తుకునే విధంగా భారతదేశంలో ఉద్యమాలు నడిపిన నేత మంద కృష్ణ మాదిగ అని అన్నారు. మానవత దృక్పథంతో మానవత వాదిగా నడిపిన ఎమ్మార్పీఎస్ ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం మంద కృష్ణ మాదిగ పొందడం మాదిగ జాతికి దక్కిన గొప్ప అరుదైన పద్మశ్రీ పురస్కారం అని ఎస్సీ



వర్గీకరణ సాధించి వెయ్యి యేండ్ల బంగారు భవిష్యత్తు మాదిగ జాతికి అందించిన మహోన్నత నేత మందకృష్ణమాదిగ అని అన్నారు. సామాజిక న్యాయమే మా గమ్యస్థానం రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, గట్టు రాములు మాదిగ, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, గురుకు యాదగిరి మాదిగ, ఇంజమూరి నర్సింహ్మా మాదిగ, మంద చంద్రయ్య మాదిగ, గట్టు శరత్ మాదిగ, కనుకుంట్ల మహేష్ మాదిగ, మామిడి అనిల్ మాదిగ, శిగ మల్లేష్ గౌడ్, గడ్డమీది వెంకటేష్ గౌడ్, మందుల శ్రీధర్, మాస్, ఎలాగందుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలకవర్గం ఏకగ్రీవం



**మీడియా టుడే,జులై 07/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామ చేనేత సహకార సంఘం పాలక వర్గాన్ని చేనేత సహకార సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . 9 మంది డైరెక్టర్ల అభ్యర్థులకు ఎన్నికల అధికారి శ్రీనివాస్ నియామక పత్రాలను అందజేశారు . అనంతరం నూతన పాలక వర్గ సభ్యులు ఆఫీస్ బేరర్లని ఎన్నుకున్నారు . పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా పొడుగు వెంకటేశం, ఉపాధ్యక్షులుగా కందగట్ల వెంకటేశం,కార్యదర్శిగా గుర్రం శ్రీనివాస్, కోశాధికారిగా సాయిని పురుషోత్తం,డైరెక్టర్లుగా గుర్రం మల్లేషం,వట్నాల వెంకటేష్, జంజీరాల సోమయ్య , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చేనేత సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ ప్రతి చేనేత కుటుంబానికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో చేరేలా కృషి చేస్తానని అన్నారు . చేనేత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి పాలక వర్గ సభ్యుల సహకారంతో తీసుకెళ్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్ , చేనేత సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , మాజీ డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , రాపోలు స్వామి , ఏలే నిర్మల , గుర్రం నారాయణ , సాయిని వెంకటేష్ , ఏలే విశ్వనాథం , కందగట్ల వెంకయ్య , ఏలూరి వెంకటేశ్వర్లు , గుర్రం సంతోష్ , వట్నాల లింగస్వామి , రాపోలు వెంకటేష్ , గుర్రం భిక్షపతి , గుర్రం చైతన్య , పొడుగు ముఖేష్ , పొడుగు మోహన్,తదితరులు పాల్గొన్నారు .

# బొగత జలపాతాన్ని ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

**ఇందిరా మహిళా శక్తి ఫుడ్ కోర్ట్ ద్వారా స్థానిక సాంప్రదాయ వంటకాలను పర్యాటకులకు అందుబాటులో ఉంచాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా జులై07(మీడియా టుడే)** వాజేడు మండలంలోని బొగత జలపాతాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తూ పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని, స్థానిక సాంప్రదాయ వంటకాలను పర్యాటకులకు అందుబాటులో ఉంచే విధంగా ఇందిరా మహిళా శక్తి ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో వాజేడు మండలంలోని బొగత జలపాతం అభివృద్ధి, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఇందిరా మహిళా శక్తి ఫుడ్ కోర్ట్ నిర్వహణ, స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బొగత జలపాతాన్ని సందర్శించే పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని కల్పించేలా పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, పార్కింగ్, విశ్రాంతి సౌకర్యాలు, భద్రత, దిశా నిర్దేశక బోర్డులు తదితర అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకులకు స్థానిక సంస్కృతి, సంప్రదాయ ఆహార రుచులను పరిచయం చేసేలా ఇందిరా మహిళా శక్తి ఫుడ్ కోర్ట్ ద్వారా జొన్న రొట్టె, బాంబూ చికెన్, నాటుకోడి, చేపల వంటకాలు, తదితర సాంప్రదాయ వంటకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాలకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధితో పాటు ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. పర్యాటక ప్రాంతంలో స్థానిక ప్రత్యేకతను ప్రతిబింబించే ఆహార పదార్థాలకు ప్రాధాన్యం కల్పిస్తూ, వచ్చే ప్రతి పర్యాటకుడికి నాణ్యమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని బొగత జలపాతాన్ని రాష్ట్ర స్థాయిలో ఆదర్శ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ వికాస్ మీనా, టూరిజం అధికారి శివాజీ, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పశు ఔషధ బ్యాంక్ నకు ఐదు వేల ఔషధాల విరాళం

**- మూగ జీవాలపై పందిరి సత్యనారాయణ ప్రేమ అసామాన్యం**



**కోదాడ, జూలై 07 (మీడియా టుడే)-:** కోదాడ పట్టణం ప్రాంతీయ పదువైద్యశాలలో జంతు సంరక్షణ మరియు పశుపోషకుల చేయూతకై దాతల సహకారం తో నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ నకు కోదాడ పట్టణ వాసి పందిరి సత్యనారాయణ ఐదు వేల రూపాయల పశు ఔషధాలను విరాళంగా అందించారు. దాత సత్యనారాయణ మాట్లాడుతూ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య మూగ జీవాల ప్రాణ సంరక్షణకు చేస్తున్న అవిరామ కృషి తనను ఎంతగానో ఆకర్షించిందని, జీతం కోసం ఏదో సమయం ప్రకారం పని చేసి వెళ్లిపోతున్న వారెందరో ఉన్న ఈరోజుల్లో ఉద్యోగానికి మించి కష్టానికి వెరవకుండా నిత్య వైద్యంతో పాటు పశుపోషకులకు పెట్టుబడి తగ్గించి పశుపోషణ లాభాల బాటలో నడిపించడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా మనపట్టణంలో అందిస్తున్న సేవలకు సహాయంగా పశు ఔషధాలను విరాళంగా అందించడం జరిగింది అన్నారు. అత్యంత ప్రేమతో జంతు సంతక్షణకు విలువైన అత్యవసర ఔషధాలను విరాళమిచ్చిన పందిరి సత్యనారాయణ దాతృత్వం అభినందనీయం అని అన్నారు అసిస్టెంట్ డైరెక్టర్ ఈ కార్యక్రమములో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురం సురేందర్ , సిబ్బంది బి శివ, చంద్రకళ పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎంపీడీవో : జలంధర్ రెడ్డి



**మీడియా టుడే వలిగొండ జులై : 07** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారంరోజు పంచాయతీరాజ్ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.జలంధర్ రెడ్డి. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న ఈ సమావేశంలో ఎంపీఓ వై. ప్రేమలత, ఏఈఈ (పంచాయతీరాజ్) జి. సందీప్ రెడ్డి , ఏఈఈ (ఆర్‌డబ్ల్యూఎస్) కీర్తి, హౌసింగ్ ఏ.ఈ.లు, ఈజీఎస్ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన రామకృష్ణ విద్యార్థులు

**జగిత్యాల మీడియా టుడే- జూలై 7** శాతవాహన సెమిస్టర్ ఫలితాలలో సత్తా చాటిన రామకృష్ణ విద్యార్థులు శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించి తమ సత్తా చాటినారు. దీూఎ ా౭ఊటవ ాఎఅవఅఎవ విభాగంలో బత్తుల షారోన్ ప్రతి సెమిస్టర్ లో 9 ా+ూూ తో పాటు మొత్తంగా 9.15 జ+ూూ సాధించినది. అదేవిధంగా గాజుల అనూష 9.48, ఉరుబా హానిస్ 9.48. జాదవ్ కీర్తి 9.16, తడగొండ పల్లవి 9.08, దీూజ వీఫ్ష్టం విభాగంలో శ్రీ గద్దె శృతి 9.44 కోడగంటి రోషిని 9. 24,ఆయేషా తపస్సు 9.24, హురియా ఫాతిమా 9.0 మరియు దీ.జూవీ విభాగంలో బోదాసు సౌమ్య 9.08, సునాకారి రాజేశ్వరి 9.08 లు సాధించి ప్రతిభ చాటినారు. వీరే కాకుండా అనేక మంది విద్యార్థులు డిస్టింక్షన్ సాధించినారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్ మరియు సిబ్బంది అభినందించినారు.




# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**మీడియా టుడే వలిగొండ జులై : 07** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బ దానయ్య మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో మందకృష్ణ మాదిగ ప్రజా పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణతో పాటు అన్ని వర్గాలకు కూడా హక్కులు సాధించిన ఘనత మహాజన నేత మందకృష్ణ అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, సలిగంజి బిక్షపతి, ఎస్సీ మోర్చ పల్లెర్ల నరసింహ, పోలేపాక బిక్షపతి మోత్కూర్ శ్రీరాములు ఉప కులాల నాయకులు ఎదురుగట్ల యాదగిరి పోలేపల్లి సుదర్శన్ పోలేపాక గణేష్ పోలేపాక ప్రవీణ్ వెంకట గల్ల మహేష్ దుబ్బ మహేష్ సూరేపల్లి స్వామి పల్లెర్ల రాఖి పల్లెర్ల శివ అరూర్ వెంకటేశం గట్టు శివ భాష వాడ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు సమయ పాలన పాటించాలి

**భూ భారతి, సాదాబైనామా దరఖాస్తులు పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**తంగళ్లపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్: మీడియా టుడే, జూలై 07 :** రెవెన్యూ అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మొత్తం సిబ్బంది ఎందరు ఉన్నారు అని ఆరా తీశారు. కార్యాలయంలో పరిశీలించారు. భూ భారతి, సాదాబైనామా దరఖాస్తులపై ఆరా తీశారు. పలు దరఖాస్తులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. భూ భారతి, సాదాబైనామా కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. కార్యాలయంలోని అన్ని ఫైళ్లను జాగ్రతగా భద్రపరచాలని, ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. పరిశీలనలో ఇంచార్జి తహసీల్దార్ మురళి సిబ్బంది తదితరులు ఉన్నారు

# ఫర్టిలైజర్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**సాగు అవసరాలకు అనుగుణంగా బుకింగ్ చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**తంగళ్లపల్లి మండలం జిల్లెలలోని పీఏసీఎస్, గ్రోమోర్ కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, జూలై 07**

ఫర్టిలైజర్ యాప్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. తంగళ్లపల్లి మండలం జిల్లెలలోని గ్రోమోర్, నేరేళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో ఎంత యూరియా ఉంది? ఎంత వచ్చింది? ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు బుకింగ్ చేసుకున్న వివరాలు మొబైల్, రిజిస్టర్ లో పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో యూరియా నిల్వలను తనిఖీ చేశారు. పీఏసీఎస్ లో రైతులు యూరియా తీసుకువెళ్లేందుకు రాగా, వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఎన్ని ఎకరాల భూమి ఉంది? ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు? ఫర్టిలైజర్ యాప్ వినియోగిస్తున్నారా? సేవలు ఎలా ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. క్యూలో నిలబడే ఇబ్బందులు దూరం అయ్యాయని, ఎప్పుడైనా తమకు నచ్చిన షాప్ లో తీసుకునే అవకాశం ఉందని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతుల కోసం ప్రభుత్వం రూపొందించిన ఫర్టిలైజర్ యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రైతులు తమకు నచ్చిన, అందుబాటులో ఉన్న షాప్ నుంచి యూరియా కొనుగోలు చేయవచ్చని స్పష్టం చేశారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ ఇతర పంటల వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. పరిశీలనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# బీసీ కళాకారులకు శుభవార్త

**హైదరాబాద్‌లో నిర్వహించే బీసీ ఆర్టిజన్స్ ఎగ్జిబిషన్ కమ్--సేల్‌ల పాల్గొనేందుకు దరఖాస్తుల ఆహ్వానం**

**జిల్లా బి సి అభివృద్ధి అధికారి బి రామ్మోహన్**

**ములుగు జిల్లా జులై07(మీడియా టుడే)**

బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న బీసీ ఆర్టిజన్స్ ఎగ్జిబిషన్--కమ్--సేల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల అర్హులైన బీసీ కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీఎంబీసీడీసీ ), హైదరాబాద్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా జూలై 16 నుంచి జూలై 26, 2026 వరకు (11 రోజుల పాటు) హైదరాబాద్‌లోని హెచ్ఎండిఏ గ్రౌండ్స్, అంబేద్కర్ విగ్రహం (ఇమాక్స్ సమీపంలో) బీసీ ఆర్టిజన్స్ ఎగ్జిబిషన్--కమ్--సేల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని అర్హులైన బీసీ కళాకారులు, చేతివృత్తిదారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా కుమ్మరి వృత్తిదారులు, వెదురు కళాకారులు, ఇనుప, చెక్క హస్తకళాకారులు, నీరా ఉత్పత్తిదారులు, చేనేత వృత్తిదారులు, తెలంగాణ సంప్రదాయ ఆహార ఉత్పత్తిదారులు, ఇతర బీసీ సంప్రదాయ వృత్తుల కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించేందుకు ఈ ప్రదర్శన వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఎంపికైన ప్రతి స్టాల్‌కు జిల్లా నుంచి హైదరాబాద్ వరకు ఒకవైపు రవాణా సౌకర్యం, ఇద్దరు సభ్యులకు 11 రోజుల పాటు ఉచిత వసతి, టీ, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. కావున ఆసక్తి గల అర్హులైన బీసీ కళాకారులు తమ వివరాలను సంబంధిత జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 10, 2026లోపు నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటన కోరారు

# వైద్యం పేరుతో ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్**




**మీడియా టుడే, జూలై 07/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ వైద్యం పేరుతో ప్రజల వద్ద డబ్బులు కాజేస్తూ ప్రజలను జలగల్లా పట్టిపీడిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారులు నిగా పెట్టాలని అలాంటి ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం డివైఎఫ్ఐ ఆలేరు పట్టణ మూడవ మహాసభలో మాజీ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ప్రభుత్వరంగ వైద్యాన్ని మెరుగు పరచకపోవడం వల్ల అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడిందని పాలకులు ప్రభుత్వాలు మారుతున్న వైద్యం మాత్రం మారడం లేదని జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల ప్రైవేటు ఆసుపత్రులు పుట్టుకొచ్చి ప్రజల రక్తాన్ని వైద్యం పేరుతో పీల్చుతున్నారని కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేకుండా ఆసుపత్రుల నిర్వహణ జరుపుతున్నారని ఇలాంటి ఆసుపత్రులకు అనుమతి ఇవ్వడంలో జిల్లా అధికారుల జోక్యం పెరుగుతుందని జిల్లా అధికారులు నిఘా పెట్టకపోవడం మూలంగా వైద్యం వ్యాపారంగా మారిపోయి ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. ఒకపక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరోపక్క ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న డాక్టర్లను గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వైద్యరంగ సమస్యలపై అనేకమార్లు జిల్లా వైద్యాధికారులకు మొరపెట్టుకున్న కనీసం స్పందన లేదని వారు అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యం లేక గాంధీ ఉస్మానియా లాంటి పెద్ద ఆసుపత్రులకు వెళ్ళవలసిన దుస్థితి ప్రమాదం మరింత తీవ్రతను బట్టి మధ్యలోనే ప్రాణాలు పోతున్న పరిస్థితి దాపురించిందని దీనిపై జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీ మంత్రులు కనీసం దృష్టి పెట్టడం లేదని వారు విమర్శించారు. వెంటనే జిల్లా వ్యాప్తంగా వైద్యరంగంపై వైద్యాధికారులు దృష్టి పెట్టి ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడిని ఆపాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు డివైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, మాజీ డివిజన్ అధ్యక్షులు మొరిగాడి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ, చెన్న రాజేష్, మురిగాడు పృథ్వి,యాసారపు ప్రసాద్,ఎక్కల దేవి భాస్కర్, రేగుంటి ప్రశాంత్,గద్దల శివకుమార్,మొరిగాడి మహావీర్, మొరిగాడి మౌర్య,ఎర్ర నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ మర్డర్ కేసులో కోర్టు సంచలన తీర్పు

**నిందితుడికి జీవిత ఖైదు (యావజ్జీవ కారాగార శిక్ష. - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, జూలై 7:**

గంబిరావుపేట పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు హత్య కేసులో నిందుతుడికి యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష, విధించినట్లు మంగళవారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధాననాయమూర్తి నీరజ గారు కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు

**కేసు -1 వివరాలు**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామనికి చెందిన వంగ సందీప్ రెడ్డి ో/శీ వంగా సంతోష్ రెడ్డి కి మరియు బీనబోయిన దేవయ్య కి మధ్య భూ వివాదాలు కలవు. ఆట్టి భూమి విషయంలో తరచు గోడవలు అవుతున్న నేపథ్యంలో సందీప్ రెడ్డి,బీనబోయిన దేవయ్యను ఎలాగైన చంపాలనే ఉద్దేశ్యంతో తేదీ 17.03.2018 నాడు దేవయ్య కుటుంబ వేడుక హాజరు అయిన సమయంలో సందీప్ రెడ్డి చాటుగా వచ్చి దేవయ్యపై కత్తితో దాడి చెయగా దేవయ్య మరణించాగా, దేవయ్య తండ్రి అయిన బీనబోయిన సిద్ధిరాములు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయ్యగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో అపట్టి సి.ఐ బన్సిలాల్ కేసు నమోదు చేసి ధార్యప్తు అనంతరం నిందితుడు వంగా సందీప్ రెడ్డి ని రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చెయడం జరిగింధి.

**కేసు -2 వివరాలు**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగ సందీప్ రెడ్డి ో/శీ సంతోష్ రెడ్డి కి మరియు కామారెడ్డి కి చెందిన మాన్నె నరసింహులూ కి మధ్య భూ వివాదాలు కలవు. ఆట్టి భూమి విషయంలో తరచు గోడవలు అవుతున్న నేపధ్యంలో సందీప్ రెడ్డి ఎలాగైనా నర్సింహులను చంపాలనే ఉద్దేశ్యంతో తేదీ 31.07.2022 నాడు నర్సింలూ మరియు అతని స్నేహితులు కలిసి పార్టీ చేసుకుంటున్న సమయంలో సందీప్ రెడ్డి వచ్చి నర్సింహులుపై గొడ్డలితో దాడి చెయగా నర్సింహులు అక్కడికక్కడే మరణించాగా నర్సింహులు అన్న కొడుకు అయిన మన్నె రాజు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయ్యగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో అపట్టి సిఐ మొగిలి కేసు నమోదు చేసి ధార్యప్తు అనంతరం నిందితుడు సందీప్ రెడ్డి ని రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చెయడం జరిగింధి.

**కోర్టు విచారణ**



కోర్టు విచారణలో భాగంగా పై రెండు హత్య కేసుల విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్ట్ మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, అప్పటి మరియు ప్రస్తుత సి.ఐ లు మొగిలి, బన్సీలాల్, వెంకటేష్, గంభీరావుపేట్ ఎస్.ఐ శ్రీకాంత్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ ఆధ్వర్యంలో20 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంటా శ్రీనివాస్ వాదించగా, శాస్త్రియ, సాంకేతిక సాక్ష్యలను పరిశీలీశీచిన తరువాత జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిందితుడైన సందీప్ రెడ్డి కి రెండు కేసులలో జీవిత ఖైదు(యావజ్జీవ కారాగార శిక్ష) విధిస్తు సంచలన తీర్పు వెల్లడించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, అప్పటి పీపీ పెంట శ్రీనివాస్, ప్రస్తుత డిఎస్పీ నాగేంద్రచారి, అప్పటి మరియు ప్రస్తుత సి.ఐ లు మొగిలి, బన్సీలాల్, వెంకటేష్, కోర్ట్ మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, గంభీరావుపేట్ ఎస్.ఐ శ్రీకాంత్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

## వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**ఉమ్మడి వరంగల్ జిల్లా మీడియా టుడే జూలై07:**

వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్వేతా రెడ్డి, ఐపీఎస్ ని మంగళవారం రోజు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన పోలీస్ కమిష ౕనర్‌కు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు చేపట్టనున్న చర్యలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన శాంతిభద్రతల అంశాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సహకారం కొనసాగాలని ఎమ్మెల్యే కోరగా, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి పేర్కొన్నారు

## క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

**-శాంతినికేతన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**


**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 7 :**



ఆర్మూర్ పట్టణంలో శ్రీ లక్ష్మీనారాయణ దత్తాత్రేయ మందిరంలో నూతనంగా క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులు గటడి ఆనంద్, ప్రధాన కార్యదర్శి డీకే రాజేష్, గెలుపొందారు. క్షత్రియ సమాజ్ కుల సభ్యులకు మాపైన ఎంతో నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపించినందుకు క్షత్రియ బంధువులకు ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ క్షత్రియ సమాజ్ అభివృద్ధికై పాటుపడతామని అన్నారు. అనంతరం ఆర్మూర్ పెద్ద బజార్లో గల శాంతినికేతన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులకు శాంతినికేతన్ సభ్యులు పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. అధ్యక్ష కార్యదర్శులు శాంతినికేతన్ సభ్యులకు ఎప్పటి లాగానే సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కర్తన్ ధర్మేందర్, జర్నలిస్ట్ బారడ్ గణేష్, పడాల్ అమర్, బారడ్ రమేష్, గటడి కిషోర్, బారడ్ కిషోర్, డి గంగమోహన్, బారడ్ కిరణ్, వచ్ఛేవాళ్ సతీష్, డీకే వినోద్, కర్తన్ విశాల్, బారడ్ రాజు, పోహార్ ముకేశ్, బారడ్ మనోరజ్, గుండు క్రాంతి, జీకే కార్తీక్, బారడ్ శివ, బారడ్ శైలేందర్, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుల్లాని సాయిలు నియామకం

**మీడియా టుడే, కామరెడ్డి జిల్లా పిట్లం: జూలై 7:**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుల్లాని సాయిలు ను నియమిస్తూ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి, ఎస్సీ సెల్ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని నియామక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి గుల్లాని సాయిలు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ సెల్ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మహబూబ్‌నగర్ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

**- యువత ఏ దేశానికి వెన్నుముక.**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**



**మహబూబ్‌నగర్. జూలై07(మీడియా టుడే):-**

మహబూబ్ నగర్ నగర అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని మైత్రి నగర్‌లో ముడా నిధులు రూ.15 లక్షలతో నిర్మించనున్న మైత్రి యూత్ అసోసియేషన్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే యువత చురుకైన భాగస్వామ్యం అవసరమని స్పష్టం చేశారు. సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడంలో యువత ముందుండాలని, వారి శక్తిని సరైన దిశలో వినియోగిస్తే నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదేవిధంగా యువత దేశానికి వెన్నెముక అన్ని రంగాలలో అభివృద్ధి కృషి చేసే విధంగా యువత ముందు ఉండాలి అన్నారు. ప్రభుత్వం యువత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి యూత్ అసోసియేషన్ భవనాలు యువతకు ఉపయోగకరంగా మారతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కార్పొరేటర్ల పాండురంగారెడ్డి, రమేష్ బాబు , ఎస్ .శేఖర్, మైత్రి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసులు, కార్యదర్శి మైత్రి యాదయ్య, నాయకులు ప్రశాంత్, అబ్దుల్ హక్, కృష్ణ కుమార్ రెడ్డి , తుప్పలి ఆంజనేయులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారాల పవిత్ర ప్రకృతి సీత్లా భవాని పండుగ వేడుకలు



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూలై 09:**

మంగళవారం రోజు కొడకండ్ల మండలం చెరువు ముందు తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన పవిత్రమైన సీత్లా భవాని పండుగ వేడుకలకు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన బంజారా సమాజం తమ కులదైవమైన సీత్లా భవానిని ప్రతి సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వారి గొప్ప సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. సీత్లా భవాని ఆశీస్సులతో ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి, రైతులు, పశువులు, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పవిత్రమైన సీత్లా భవాని పండుగ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ ప్రతి ఇంట ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సుభిక్షాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి ఈ నెల 18 వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్

### -ఇంచార్జి కార్యదర్శి న్యాయమూర్తి కె. రాణి

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 07 :
జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలనుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 18న జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్ లు నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి న్యాయమూర్తి శ్రీమతి కే రాణి తెలిపారు. ఈ లోక్ అదాలత్ లలో మేజిస్ట్రేట్ కోర్టులలో పెండింగ్ లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను ఇరు పార్టీల సమ్మతి ద్వారా పరిష్కరించనున్నట్లు తెలిపారు. వీటితోపాటు జిల్లా కోర్టులలో ఆప్పీల్ ల లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను కూడా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కేసులలో ఇరుపార్టీల వారు ఈ ప్రత్యేక లోకదాలత్ లను ఉపయోగించుకొని వారిపై కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా న్యాయమూర్తి వారికీ సూచించారు. ఈ లోకదాలత్ లలో కేసులు పరిష్కరించుకోవాలనుకునేవారు సంబంధిత న్యాయవాదులను సంప్రదించాలని తెలిపారు.000

## తెల్లబండ తండాలో ఘనంగా సీత్లా భవాని పండుగ వేడుకలు



**అనంతగిరి మీడియా టుడే-: అనంతగిరి జులై 07**
:మండల పరిధిలోని వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాలో గిరిజనుల ఆరాధ్య పండుగైనా సీత్ల భవానీ పండుగ వేడుకలను గిరిజనులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలో సర్పంచ్ భూక్య శైలజ నాగరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన సర్పంచ్ భూక్య శైలజ నాగరాజు మాట్లాడుతూ గిరిజనుల ప్రాముఖ్యతను తెలిపే సీత్లా భవానీ పండుగను ఖరీఫ్ పంటకు ముందుగా గిరిజనులు జరుపుకుంటామన్నారు.బంజారాల జీవణసరళిపై ఎంతో ప్రభావాన్ని చూపుతున్న ప్రత్యేక పండుగను గిరిజనులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామన్నారు.వరుణదేవుడు కరుణించి సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు, పశుపక్షాదులు ఆరాధ్యంగా ఉండాలని కోరుతూ ప్రతీ గిరిజన తండాల్లో సీత్లా భవానీ పండుగను జరుపుకుంటామన్నారు. పాడి పశు వులకి ఎలాంటి వ్యాధులు రాకుండా పూజలు చేస్తున్నట్లు తెలిపారు. ఏడుగురు భవానీ దేవతల ప్రతిమలను తూర్పు అభిముఖంగా ప్రతిష్టించి ప్రతిమలకు పూలు, ఆకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పెళ్లికాని యువతులు ఏడుగురు భవానీ దేవతలకు బెల్లంతో వండిన నైవేద్యాన్ని సమర్పించి తమ కోరికలు తీరాలని దేవతలను వేడుకుంటారని చెప్పారు.సీత్లా భవానీ వేడుకలకు గ్రామంలోని వివిధ ప్రజాప్రతినిధులు,నాయకులు హాజరై వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 10వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న " జిల్లా సదస్సు " ను జయప్రదం చేయండి

### సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

**మీడియా టుడే, జూలై07/ఆలేరు ఆర్సీ:**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక , వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 10వ తేదీన సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహిస్తున్న " జిల్లా సదస్సు " లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు నిచ్చారు. మంగళవారం సుందరయ్య భవన్, భువనగిరిలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు కొమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ 12 సంవత్సరాల కాలంలో అనేక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లలు తెచ్చి హక్కులను హరించిందని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకంగా ఉపయోగపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి విబి జిరాంజీ చట్టం తెచ్చి గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా చేస్తున్నదని విమర్శించారు. మరోపక్క దేశానికి బువ్వ పెడుతున్న రైతులను హరిగోసపెడుతూ కార్పోరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టడానికి కొత్త కొత్త విధానాలకు నూతన విత్తన చట్టాన్ని తెచ్చి, విద్యుత్ సంస్కరణల పేరుతో సవరణ బిల్లును తెచ్చి రైతులను మోసం చేస్తుందని అన్నారు. అనేక లాభాలు గడిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ప్రైవేట్ పరం చేస్తూ ప్రజల పైన భారాలను మోపుతూ మనువాద ముసుగులో భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలనే కుట్రలు చేస్తుందని ఈ కుట్రలకు వ్యతిరేకంగా నాటి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న " జైలు భరో " కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం జయప్రదం చేయడానికి ఈనెల 10న " జిల్లా సదస్సు " నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పాల్గొంటున్నారని నర్సింహ తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మూడు సంఘాల జిల్లా ఆఫీస్ బేరర్స్ దాసరి పాండు, బొల్లు యాదగిరి, బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, సిరిపంగి స్వామి, మాయా కృష్ణ, యండి పాషా, తుర్కపల్లి సురెందర్, గొరిగి సోములు, చీరిక అలివేల,తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా చైతన్యానికి కలం ఖడ్గం.. ప్రజా సైనిక దళపతికి ప్రతిష్ఠాత్మక శ్రీశ్రీ అవార్డు



**భద్రాద్రి కొత్తగూడెం : రామవరం జులై 7**
వినోద్ మీడియా టుడే సమాజ ంలోని అన్యాయాలు, అవినీతి, ప్రజా సమస్యలపై నిరంతరం తన కలంతో పోరాడుతున్న రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు, ప్రజా కవి మహమ్మద్ ముస్తఫాకు ప్రతిష్ఠాత్మక "శ్రీశ్రీ అవార్డు" లభించింది .సవ్యసాచి, శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో ఆయన పాల్గొని, నేటి రాజకీయ పార్టీలు, నాయకులు ప్రజా సమస్యలను విస్మరించి ధనార్జనే లక్ష్యంగా దేశ సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారనే సామాజిక సందేశంతో కూడిన కవితను ఆలపించారు. ఆయన కవిత సభికులను ఆలోచింపజేయగా, నిర్వాహకులు, వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కవులు, సాహితీవేత్తలు ఘనంగా అభినందించారు.లఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక చైర్మన్, ప్రముఖ కవి-రచయిత, కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రణాళిక అధికారి డాక్టర్ పార్థసారధి చేతుల మీదుగా మహమ్మద్ ముస్తఫాకు శ్రీశ్రీ అవార్డును ప్రదానం చేసి సత్కరించారు.అవార్డు స్వీకరించిన అనంతరం మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ, "ప్రజా చైతన్యానికి కలం ఒక ఖడ్గం. ఆ ఖడ్గాన్ని సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించకపోతే అది తుప్పు పట్టడమే కాదు, రేపటి సమాజంలో జరిగే అకృత్యాలకు మౌనంగా సహకరించిన వారమవుతాం. కళాకారులు, కవులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత" అని పేర్కొన్నారు.తనకు లభించిన ఈ గౌరవం వ్యక్తిగత విజయంగా కాకుండా, రామవరం ప్రజల ప్రేమాభిమానాలకు, వారి గౌరవానికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని ఆయన భావోద్వేగంగా తెలిపారు.ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు, కవులు మహమ్మద్ ముస్తఫాకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యలపై ఆయన కలం మరింత పదునుగా సాగాలని ఆకాంక్షించారు.ఈ వార్తకు బ్యానర్‌లో బాగా ఆకట్టుకునే హెడ్‌లైన్: "కలం ఖడ్గమైతేనే సమాజానికి న్యాయం -- శ్రీశ్రీ అవార్డుతో సత్కరించబడిన మహమ్మద్ ముస్తఫా".

## రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు వికారాబాద్ జిల్లా పోలీసుల సన్నద్ధత

### పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాల పెంపే లక్ష్యం : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS

**వికారాబాద్ మీడియా టుడే జూలై 7:-**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 3వ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్--2026, అనంతరం జరిగే 70వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్ (ఐ.పి.ఎస్) 2026-27 పోటీలకు సన్నద్ధతలో భాగంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ డ్యూటీ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పోటీలను ఎస్పీ స్వయంగా పరిశీలించి పోలీసు సిబ్బంది ప్రతిభను అంచనా వేశారు.ఈ సందర్భంగా యాంటీ సబోటేజ్ చెక్, ఖ-9 స్క్వాడ్, గ్రౌండ్ సెర్చ్, వాహనాల తనిఖీ, గదుల తనిఖీ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పేలుడు పదార్థాలు, మాదకద్రవ్యాలను గుర్తించే ప్రత్యేక నైపుణ్యాన్ని డాగ్ స్క్వాడ్ ప్రదర్శించగా, అనుమానాస్పద వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో గుర్తించడం, అత్యవసర పరిస్థితుల్లో సమర్థంగా స్పందించడం వంటి అంశాల్లో పోలీసు సిబ్బంది తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ మాట్లాడుతూ, పోలీస్ డ్యూటీ మీట్‌లు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచే అవకాశాన్ని కల్పిస్తాయని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ఈ పోటీలను సవాల్‌గా స్వీకరించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేశ్ మీనా, ఐపిఎస్, డీసీఆర్‌బీ డీఎస్పీ జానయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, డీఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు నాగార్జున, జములప్ప, ఆర్‌ఐ నాగరాజు, వివిధ విభాగాల అధికారులు, పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్లు తదితరులు పాల్గొన్నారు.





## యాదగిరిగుట్ట ఎస్‌వీఎన్ విద్యార్థి ఘనత

**ఐఐటీ జమ్మూలో సీటు సాధించిన మాలోతు మురారి - పదో తరగతి వరకు ఎస్.వీ.ఎన్ లోనే విద్యాభ్యాసం**

**బిఎఎస్ స్కీమ్ ద్వారా ఉచిత విద్యను పొంది ఐఐటీ ర్యాంక్ సాధించిన ప్రతిభావంతుడు**

**పాఠశాల ఆవరణలో మురారికి ఘన సన్మానం**




**మీడియా టుడే,జూలై 07/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ ఎస్.వీ.ఎన్ హైస్కూల్ విద్యార్థి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాడు. ఈ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్న మాలోతు మురారి అనే విద్యార్థి,దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐటీ ప్రవేశ పరీక్షలో 1530వ జాతీయ ర్యాంకు సాధించి,ఐఐటీ జమ్మూలో 'మెటీరియల్స్ అండ్ మెటలర్జికల్ ఇంజనీరింగ్' విభాగంలో సీటు కైవసం చేసుకున్నాడు. ఒక సాధారణ నేపథ్యం నుండి వచ్చి దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థలో సీటు సాధించడం పట్ల స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఘనంగా సన్మానం -- కేరింతలు కొట్టిన విద్యార్థులు.విద్యార్థి మురారి సాధించిన అద్భుత విజయానికి గుర్తుగా మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తోటి విద్యార్థుల చప్పట్లు, కేరింతలు, హర్షధ్వానాల మధ్య మురారిని వేదికపైకి ఆహ్వానించి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు .బిఎఎస్ స్కీమ్ ద్వారా ఉచిత విద్య- యాజమాన్యం హర్షం:ఈ సందర్భంగా ఎస్.వీ.ఎన్ విద్యాసంస్థల ఫౌండర్ మరియు కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురిలు మాట్లాడుతూ మురారి విజయం తమ విద్యాసంస్థకు ఎనలేని కీర్తిని తీసుకువచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యాశాఖకు చెందిన బిఎఎస్(బెస్ట్ అవలేబుల్ స్కూల్)స్కీమ్ కింద మురారి తమ పాఠశాలలో ఉచితంగా నాణ్యమైన విద్యను అభ్యసించాడని వారు గుర్తుచేశారు. ఆర్థికంగా వెనుకబడినప్పటికీ, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని మురారి నిరూపించాడని కొనియాడారు.సముచితమైన ప్రోత్సాహం, సరైన మార్గదర్శకత్వం లభిస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించగలరన డానికి మురారి ప్రయాణమే ఒక నిదర్శనమని, భవిష్యత్తులో అతను మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.మురారి సోదరుడు మాలోతు రాజేష్ ఇచ్చిన ప్రోత్సాహం గురించి కూడా ప్రముఖంగా మాట్లాడారు.

## తుర్కపల్లి మండలంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**మీడియా టుడే, జూలై 07/ఆలేరు ఆర్సీ:**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి 32 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు మోత్కుపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగ కేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్ అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానం గురించి ప్రసంగించారు. ఎమ్మార్పీఎస్ ప్రస్థానం ఓ లక్ష్యాలు గురించి మాట్లాడుతూ 1993 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో పుట్టిన మాదిగ దండోరా ఉద్యమే ఈరోజు దేశవ్యాప్త ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచింది. 33 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలితంగా ఎస్సీల్లోని 59 కులాలకు వర్గీకరణ ద్వారా మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగింది.ఈ వర్గీకరణ సాధనలో తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని చట్టం చేసి అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం. ఎమ్మార్పీఎస్ 32 ఏళ్ల పోరాట ఫలితంగా దక్కిన ఈ వర్గీకరణ వల్ల రాష్ట్రంలోని మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థులకు, నిరుద్యోగులకు మేలు జరుగుతుందని విశ్వసిస్తున్నాం. ఎమ్మార్పీఎస్ నిరంతరం ఈ క్రింది లక్ష్యాల కోసం పోరాడుతుందని అవి(1)వర్గీకరణ చట్టానికి కేంద్రంలో 9వ షెడ్యూల్ రక్షణ కల్పించాలని డిమాండ్.(2)ప్రైవేట్ విద్యా, వైద్య రంగాలలో రిజర్వేషన్ల అమలు.(3)పారిశుధ్య కార్మికుల రెగ్యులరైజేషన్-నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తింపు.(4)దళితులపై దాడుల నివారణ - ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కఠినంగా అమలు.(5)పేద విద్యార్థులకు ఉచిత విద్య, ప్రైవేట్ ఫీజు నియంత్రణ.ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి మాసపాక విజయ్ కుమార్,మోత్కుపల్లి భిక్షపతి,కీసర రాజు,మాసపాక వెంకటేష్,తుటి చందు,తదితర నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ 32 ఏళ్ల పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక న్యాయం సాధన కోసం ఇంకా ముందుకు సాగుదామని నాయకులు పిలుపునిచ్చారు.



## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ఆఫ్ ఓటర్ లిస్ట్ - స ర్) ప్రక్రియ వివరాలు తెలిపిన ఎమ్మెల్యే.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 7):**



నాగుల కర్నూలు జిల్లాలోని 20 మండలాల్లో ఇప్పటికే ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం మొదలైందని ప్రతి ఒక్కరికి ఎన్నిమరేట్ ఫారాలను అందించడం జరిగిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశి కృష్ణ తెలిపారు మంగళవారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, 20 మండలాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) ఇప్పటికే ప్రారంభమైందనిఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ఇప్పటికే పూర్తయిందని. ఈ ఫారాలను అప్‌లోడ్ చేసే కార్యక్రమం కూడా మొదలైందని,పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మరియు ముఖ్యంగా బిఎల్ఎ-2 (బూత్ లెవెల్ ఏజెంట్స్) అందరూ చొరవ తీసుకుని, బి ఎల్ ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్స్) తో సమన్వయం చేసుకోవాలని కోరారు.ఈ నెల 24వ తేదీ లోపు పెద్ద మొత్తంలో ఓటర్లందరి ఎన్యూమరేట్ ఫారాలను నింపి, సంతకాలు తీసుకుని బి ఎల్ ఓ లకు అందించి, రశీదు రిసిప్ట్ తీసుకోవాలని సూచించారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ, రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మీనాక్షీ నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు పిసిసి (పీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఓటర్ల జాబితాలో ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చూడడం మరియు ఏ ఒక్క ఓటరు పేరు కూడా మిస్ కాకుండా చూసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని. అందరూ కొత్తగా ఫారాలు నింపి అప్లై చేసుకోవాలని కోరారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు


### ప్రిన్సిపల్ డాక్టర్ టి మంజుల



**మీడియా టుడే అచ్చంపేట (జూలై 7):**
నాగర్ కర్నూలు జిల్లా టిజిఎస్ డబ్ల్యు ఆర్ డి సి (ఉమెన్ )2026-27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న కొన్ని సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి మంజుల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్సి, బీకాం, బిఎ, కోర్సులలో ప్రవేశాలు కల్పించనున్నారని, ఆసక్తిగల ఎస్సీ విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు దోస్త్ రిజిస్ట్రేషన్ ఫారంతో కళాశాలలో హాజరుకావాలని మిగతా మిగతా వివరాల కోసం 8790326258 నంబర్ లో సంప్రదించగలరని సూచించారు.

# ప్రమాదవశాత్తు విద్యార్థి మృతి

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 7):**



నాగర్ కర్నూలు జిల్లా బిజినేపల్లి మండలంలోని వెలుగొండకు చెందిన పదవ తరగతి విద్యార్థి వీర్ల నాగరాజు (15) మంగళవారం వాష్ రూమ్ కి వెళ్తూ నీటి సంపుకు కాలు తగిలి పక్కనే ఉన్న మెట్ల కుత్తల బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, తల్లిదండ్రులకు ఒక గానొక కుమారుడు కావడంతో వారి రోదనలు మిన్నంటాయని తెలిపారు. విద్యార్థి నాగరాజు మృతి పట్ల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు,తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

# అమ్రాబాద్ టైగర్ జోన్ లో కలవనున్న రేకుల గడ్డ గ్రామం.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 7):**



నల్గొండ జిల్లా నల్లమల అడవి ప్రాంతంలో గల చందంపేట మండలంలోని రేకులగడ్డ గ్రామం అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ జోన్ ప్రాజెక్టులో విలీనం కానుంది.మౌలిక వసతులు లేకపోవడంతో అధికారులు ప్రతిపాదించిన పునరావాస కేంద్రానికి వెళ్లేందుకు గ్రామస్తులు అంగీకరించారు దీనిపై అధికారులతో జరిగిన చర్చల్లో కుటుంబానికి 5 ఎకరాల భూమి, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయల ఆర్థిక సాయం ఇంటికి ప్రత్యేక పరిహారం ఇవ్వాలనే ప్రతిపాదనలు అధికారులు ఖరారు చేశారు.

# ఆలేరు మున్సిపాలిటీలో 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మీడియా టుడే, జూలై07/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలో 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కందుల నర్సింగరావు మాదిగ అధ్యక్షత వహించడం జరిగింది.ముఖ్య అతిథులుగా బిర్రు మహేందర్ మాదిగ,నల్ల చంద్ర స్వామి మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కందుల శంకర్ మాదిగ ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు పుల్లూరు రవి పట్టణ అధ్యక్షుడు పంగ మేఘరాజు హై స్కూల్ టీచర్ క్రైస్తవ మత పెద్దలు బాబు మరియు గ్యార బాలచందర్ కందుల కుమార్ కందుల స్వామి గ్యార రాజు బర్రె ప్రభాకర్ ఎర్ర మధు తదితరులు పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# భువనగిరి పురపాలక సంఘంలో ఎస్ఐ ఆర్ పై అవగాహన సమావేశం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 7:**





యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు మంగళవారం ఎస్ ఐ ఆర్ పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అధ్యక్షత న జరిగిన ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి,భువనగిరి కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆర్ డి ఓ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ యొక్క ప్రాముఖ్యత,ఓటరు జాబితా సవరణవిధానం,ప్రజలకు కల్పించవలసిన సేవల గురించి వివరంగా వివరించారు.అంతేకాకుండా ఈ సమావేశంలో ఎస్ ఐ ఆర్ ఫారం ఎలా నింపాలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మరియు ఆర్ పి లకు అవగాహన కల్పించారు.ప్రతి వార్డులో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటరు జాబితా సవరణ పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ,ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితా సవరణ పూర్తి చేయాలని బి ఎల్ వో లకు మరియు మెప్మా ఆర్ పి లకు, అధికారులకు సూచించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశం అనంతరం భువనగిరి మాజీ శాసనసభ్యులు కొమ్మిడి నరసింహా రెడ్డి మరణించిన నేపథ్యంలో పురపాలక సంఘ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మార్వో జగన్ మున్సిపల్ కమిషనర్,చంద్ర ప్రకష్ రెడ్డి పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్ వైస్ చైర్మన్ పోతాం శెట్టి మంజుల మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు మున్సిపల్ కౌన్సిలర్లు, కోప్షన్ సభ్యులు అధికారులు బిఎల్ఓ లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం నగరం 58 డివిజన్ బి సి కాలనీ నందు జరిగిన కోటి రూపాయల నిధుల మంజూరులో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు శెట్టి రంగారావు అధ్యక్షతన జరిగిన సభలో గౌరవ మంత్రివర్యులు తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం నగరంలో డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తుల కృషి చేస్తానని దానిలో భాగంగానే ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్, డిపార్ట్మెంట్ ఇ ఇ కృష్ణలాల్, డి ఇ శ్రీనివాసరావు, ఏ ఇ తేజ, కొండలరావు ,స్థానిక నాయకులు నాంపల్లి శంకరయ్య, పాలడుగు నాగేశ్వరావు, పోటు కళావతి, ఆకుతోట ఉపేందర్, రామాచారీ, పోట్ల నాగేశ్వరావు, ఏటుకూరి కోటేశ్వరరావు, ఈడ్పుగంటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ కట్టుబడి ఉంది

## -ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇన్‌చార్జి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ తెలిపారు.ఖమ్మం నగరంలోని పిస్తా హౌస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఒక వినియోగదారుడు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంబంధిత రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలు, వంటశాల నిర్వహణ, ఆహార భద్రత ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా రెండు ఆహార పదార్థాల చట్టబద్ధ (యాక్ట్ ) నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారుఈ సందర్భంగా ఇన్‌చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ మాట్లాడుతూ, ప్రయోగశాల నివేదికలు అందిన అనంతరం వాటిలో తేలిన ఫలితాల ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఇతర ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించడంతో పాటు, నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని, ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినియోగదారులు ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రత, నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నాసిరకం, కలుషితమైన లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి రాజీ లేకుండా ఫుడ్ సేఫ్టీ శాఖ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ

**దేశంలో మార్పు అనివార్యం రాముడి హుండీకే శఠగోపం పెట్టారు**

**అయోధ్య నిధులపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరపాలి**

**సీపీఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ**





భద్రాద్రి కొత్తగూడెం (భద్రాచలం) జూలై 7 వినోద్ మీడియా టుడే దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తూ రాజకీయ ప్రత్యర్థులను చీల్చే కుట్రలకు భారతీయ జనతా పార్టీ పాల్పడుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ ఆరోపించారు. ప్రజాభిప్రాయాన్ని పక్కనబెట్టి అధికారాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా బీజేపీ వ్యవహరిస్తోందని విమర్శించారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఉమ్మడి ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యుల రాజకీయ--సైద్ధాంతిక శిక్షణా తరగతులు మంగళవారం భద్రాచలంలో ప్రారంభమయ్యాయి. పార్టీ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కే. రామకృష్ణ ప్రసంగించారు.పలు రాష్ట్రాల్లో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను అస్థిరపరచడం, రాజకీయ పార్టీలను చీల్చడం, ఓటర్ల జాబితాల నుంచి పేర్లు తొలగించడం వంటి చర్యలతో ప్రజాస్వామ్య విలువలకు బీజేపీ తూట్లు పొడుస్తోందని ఆయన ఆరోపించారు.అయోధ్య రామాలయానికి భక్తులు సమర్పించిన విరాళాల వినియోగంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తూ, నిధుల లావాదేవీలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, సంబంధిత సంస్థలు ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. దేశ ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని, ప్రభుత్వ అప్పులు పెరగడం, రూపాయి విలువ తగ్గడం, నిరుద్యోగం, ధరల పెరుగుదల ప్రజల జీవితాలను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. నల్లధనం తీసుకొస్తామని, అవినీతిని నిర్మూలిస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపించారు.దేశంలో రాజకీయ మార్పు తప్పదని, యువత మరియు విద్యార్థులే ఆ మార్పుకు ప్రధాన శక్తిగా నిలుస్తారని రామకృష్ణ అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే శక్తులను బలోపేతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పార్టీ విస్తరణ, ప్రజా ఉద్యమాల బలోపేతమే లక్ష్యంగా ఆగస్టు 6 నుంచి 15 వరకు తెలంగాణవ్యాప్తంగా గ్రామగ్రామాన పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు.తొలి రోజు శిక్షణా తరగతుల్లో "సమకాలీన సమాజంలో మార్క్సిజం ప్రాధాన్యత"పై ప్రొఫెసర్ యుగల్ రాయల్, "తీవ్ర ఆర్థిక సంక్షోభంలో భారతదేశం" అంశంపై బి.వి. మోహన్ రెడ్డి బోధించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, జమ్ముల జితేందర్ రెడ్డి, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎర్రా బాబు, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్‌కే జానీమియా, మున్నా లక్ష్మీకుమారి, ఏపూరి లతాదేవి, గోవిందరావు, ఎస్టీ సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర, కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణను పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలి

**-స్వీకరించిన ఫామ్ లను డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి**

**ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు చేయాలి.**

**మధిర, ఎర్రుపాలెం మండలాలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర పట్టణంతో పాటు ఎర్రుపాలెం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న విధానం, నింపిన ఫారాలను స్వీకరిస్తున్న తీరు, ఓటర్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు కాలనీలు, నివాస ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్ ఓటర్లతో నేరుగా మాట్లాడారు. ఎన్యూమరేషన్ ఫారాలపై వారికి ఉన్న సందేహాలు, అపోహలను తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఉద్దేశ్యం, ఫారాల ప్రాముఖ్యత, సకాలంలో వివరాలు అందజేయాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా బీఎల్ఓ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే వివరాలను నమోదు చేయాలని, సమాచార నమోదులో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితానే మూలాధారం అని, అందులో ప్రతి ఓటరు వివరాలు తప్పుల్లేకుండా నమోదు కావడం అత్యంత కీలకమని ఆయన అన్నారు. ప్రతి నమోదు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓ రోజువారీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని తమ పరిధిలోని ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించి, పూర్తి చేసిన ఫారాలను నిర్దేశిత గడువులోగా తిరిగి స్వీకరించి డిజిటైజేషన్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎవరూ మిగిలిపోకుండా ప్రతి కుటుంబాన్ని చేరుకోవాలని, సర్వే ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదని సూచించారు.ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ సమయంలోనే ఓటర్లకు ఎదురయ్యే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని, తప్పుడు ప్రచారం లేదా అపోహలకు ఆస్కారం లేకుండా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్లలో విశ్వాసం పెంపొందించడం, ఎన్నికల ప్రక్రియపై స్పష్టత కల్పించడం బీఎల్ఓల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఓటరు తన వ్యక్తిగత వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత గడువులోగా సంబంధిత బీఎల్ఓలకు అందజేసి ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు .పారదర్శకమైన, విశ్వసనీయమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని ఆయన కోరారు. అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే నాణ్యమైన ఓటరు జాబితా సిద్ధమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, మధిర మున్సిపల్ కమిషనర్, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ దొంగల ముఠా అరెస్ట్

## -పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి - 74 కిలోల రాగి తీగలు స్వాధీనం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 7 :** ట్రాన్స్ఫార్మర్ దొంగల ముఠా అరెస్ట్ 74 కిలోల రాగి తీగలు స్వాదీనం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలోని రాగి కాయిల్స్‌ను దొంగిలిస్తూ పలు పోలీస్ స్టేషన్ పరిధుల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 74 కిలోల రాగి తీగను, ఒక బజాజ్ మాక్సిమా ట్రాలీ ఆటో, మూడు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లు, దొంగతనాలకు ఉపయోగించిన పనిముట్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఆర్మూర్‌కు చెందిన కర్రె వినోద్ కుమార్, అంద్రాసి నవీన్, గుంబోల్ల ఈశ్వర్, బాజ హరిప్రసాద్, కర్రె విజయ్ కుమార్, మూల దుర్గాప్రసాద్ రెడ్డి, తదితరులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి, పగటి సమయంలో స్క్రాప్ కొనుగోలు చేస్తున్న నెపంతో గ్రామాల శివార్లలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను గుర్తించేవారు. అనంతరం రాత్రి వేళల్లో ట్రాన్స్ఫార్మర్లలోని రాగి కాయిల్స్‌ను దొంగిలించి, ఆర్మూర్ కు చెందిన స్క్రాప్ వ్యాపారి అబ్దుల్ వసీం అలియాస్ తిల్లి బాబాకు విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నట్లు విచారణలో తేలింది. నిందితులు వేల్పూర్, బాల్కొండ, మెండోర, భీంగల్, ఆర్మూర్, యెర్గట్ల పోలీస్ స్టేషన్ పరిధుల్లో మొత్తం 19 చోరీ కేసుల్లో పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. పాత చోరీ సొత్తు కొనుగోలు కేసుల్లో కూడా అబ్దుల్ వసీం అలియాస్ తిల్లి బాబాపై గతంలో కేసులు నమోదైనట్లు వెల్లడించారు. సోమవారం ఉదయం పడగల్ గ్రామ శివారులోని పాత బీటీ రోడ్డు పై రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు అధికారులు తెలిపారు. అనంతరం ఆర్మూర్‌లో స్క్రాప్ వ్యాపారి అబ్దుల్ వసీంను కూడా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, విద్యుత్ మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, చోరీ సొత్తు కొనుగోలు చేసే వారిపైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా గ్రామంలోకి వస్తే వారిపైన నిఘా పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి శుభం నగరాలే, ఈ సందర్భంగా కేసులు చేదించిన పోలీసులను సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి, రూరల్ సీఐ జాన్ రెడ్డి, వేల్పూరు సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిరణ్, బాల్కొండ సబ్ ఇన్స్పెక్టర్ శైలేందర్ పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్‌కు ఘన సన్మానం

**- జర్మనీ పర్యటన ముగించుకుని వచ్చినందుకు అవుట్‌సోర్సింగ్**

**ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మర్యాదపూర్వక భేటీ**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 07 :**

తెలంగాణ ప్రభుత్వం =ఖూూూ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక "GermanyInternationalization ాతీశీస్త్రతీఘఎ"ను విజయవంతంగా పూర్తి చేసుకుని, జర్మనీలోని ప్రముఖ విద్యా సంస్థలతో కీలకమైన అంతర్జాతీయ అవగాహన ఒప్పందాలు (వీశీఖం) కుదుర్చుకొని స్వదేశానికి తిరిగి విచ్చేసిన శాతవాహన విశ్వవిద్యాలయ గౌరవ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ గారిని శాతవాహన యూనివర్సిటీ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసింది. యూనివర్సిటీలోని వీసీ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్ అంజద్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ మీస మాధురిల ఆధ్వర్యంలో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ గారిని పుష్పగుచ్ఛంతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. వీసీ జర్మనీ పర్యటన ద్వారా శాతవాహన యూనివర్సిటీ ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయికి చేరిందని కొనియాడారు. అంతర్జాతీయ సంస్థలతో కుదిరిన ఒప్పందాలు విశ్వవిద్యాలయ భవిష్యత్ అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నత ప్రమాణాలకు ఎంతో దోహదపడతాయని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తమ నూతన కార్యవర్గ వివరాలను వీసీ గారికి వివరించగా.. ఆయన సానుకూలంగా స్పందిస్తూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. యూనివర్సిటీ సర్వతోముఖాభివృద్ధికి, సిబ్బంది సంక్షేమానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని వీసీ పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు:ప్రెసిడెంట్ అంజద్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ మీస మాధురి, ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వర్ రావు, రాజ్ కమల్ సింగ్, కోశాధికారి సాజిద్ పాషా, జాయింట్ సెక్రటరీలు సంధ్య, శ్రీనివాస్, సలహాదారులు శ్రీకాంత్, సంతోష్, మారుతి, శేఖర్, కిషన్ మరియు ఇతర అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, అచ్యుతాపురం గ్రామం:ఈ రోజు అచ్యుతాపురం గ్రామానికి చెందిన పాకనాటి పోలయ్య గారి పూరి ఇల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందేలా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారితో, మరియు అధికారులతో మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# సీసనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**మండల వైద్యాధికారి**



**కుల్కచర్ల , (మీడియా టుడే) జూలై 07:** సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తో సమావేశం నిర్వహించారుఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలోఎక్కువగా డెంగ్యు, మలేరియా,టైఫాయిడ్ జ్వరాలు వ్యాపిస్తూ ఉంటాయి క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉంటూ సీసనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలి .ప్రతిరోజు ఫీవర్ సర్వే క్రమం తప్పకుండా నిర్వహించాలి అని 3 రోజులకి మించి జ్వరం ఉంటే ఆస్పత్రికి పంపాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో లో ఎమ్ ఎల్ పి , డాక్టర్ మాధురి ,హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య ,ఏఎన్ఎమ్ ఆశ కార్యర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సందర్భంగా అనాథలకు అన్నప్రసాదాల పంపిణీ

**రాకం శ్యామ్ బాబు దంపతులు**

**- యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

రాకం శ్యామ్ బాబు ఉద్యోగ విరమణ సందర్భంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాకం శ్యామ్ బాబు దంపతులు అన్నం సేవా ఫౌండేషన్లోని అనాథలకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాకం శ్యామ్ బాబు దంపతులు మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఉద్యోగ జీవితానికి వీడ్కోలు పలుకుతున్న వేళ అనాథలకు భోజనం అందించడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కత్తి నెహ్రూ గౌడ్, షేక్ జాఫర్, వైస్ ప్రెసిడెంట్ వి.డి.ఐ. జయరాజ్ మాట్లాడుతూ,రాకం శ్యామ్ బాబు దంపతులు చేసిన సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అన్న ప్రసాదాల వితరణ అనంతరం రాకం శ్యామ్ బాబు దంపతులను అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ సభ్యులు శాలువాలతో సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, అన్నం సేవా ఫౌండేషన్ ప్రతినిధులు, సైదులు, ఎజాజ్, పలువురు సామాజిక సేవకులు, అన్నం సేవా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు**

**27వేల ప్రభుత్వ పాఠశాలలు 4వేల క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలలుగా కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**

**మీడియా టుడే, జూలై 07/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయునితోమాట్లాడడంజరిగిందనీ రాష్ట్రంలో, దేశంలో విద్యారంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ, విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల బలవంతపు అమ్మకాలు, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడం, ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలను నిర్వీర్యం చేయడం, విద్యారం గానికి బడ్జెట్‌ను తగ్గించడం వంటి చర్యలు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఈ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు జూలై 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,ప్రజాసంఘాలుజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మీడియాతో మాట్లాడుతూ 27వేల ప్రభుత్వ పాఠశాలలు 4వేల క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలలుగా కుదింపు నిర్ణయాన్నిఉపసంహరిం చుకోవాలనీ, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను వెంటనే మానుకోవాలనీ, ప్రభుత్వ విద్యకు తగిన బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ, అన్ని ఖాళీ ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి కఠిన నియంత్రణలు అమలు చేయాలనీ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల బలవంతపు అమ్మకాలను నిలిపివేయాలనీ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించాలనీ, పెండింగ్ లో ఉన్న 7 వేల కోట్ల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలనీ, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని,మధ్యాహ్నం భోజన పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, బ్రేక్ ఫాస్ట్ వంటివి అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని




కోరారు. ప్రజాస్వామ్య, లౌకిక, శాస్త్రీయ విద్యను కాపాడుకోవడానికి, విద్యాహక్కును పరిరక్షించుకోవడానికి ప్రతీ విద్యార్థి జూలై 10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగస్వామి కావాలనీ, ఈ బంద్‌ను విజయవంతం చేసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కందుల మధు ఏఐఎస్ఎఫ్,జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ,ఏ ఐఎస్ ఎఫ్ నాయకులు ఉదయ్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# బఫర్ జోన్‌ను బఫర్ చేస్తున్నారా

**చుంచుపల్లిలో అనధికార నిర్మాణాలపై అధికారుల మౌనం ఎందుకు**

**మెయిన్ రోడ్డు మీదనే పనులు ట్రాఫిక్కు అంతరాయం - చట్టం సామాన్యులకే నా బడా నాయకులకు లేవా**



**కొత్తగూడెం: చుంచుపల్లి జూలై 7 వినోద్ మీడియా టుడే**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎదురుగా ఉన్న అండర్ గ్రౌండ్ కన్స్ట్రక్షన్ బఫర్ జోన్ పరిధిలో 1/ 70 యాక్ట్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజలు పలుమార్లుఫిర్యాదులు చేసినప్పటికీ పంచాయతీ అధికారులు, ఇరిగేషన్ శాఖ స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బఫర్ జోన్ అనేది నీటి వనరులను పరిరక్షించేందుకు, భవిష్యత్ ప్రమాదాలను నివారించేందుకు చట్టం కల్పించిన రక్షణ కవచం. అలాంటి ప్రాంతాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం, చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చట్టం సామాన్యులకేనా? అధికారుల కళ్ల ముందే నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ఎందుకు చర్యలు లేవు? ఎవరి అండతో ఈ నిర్మాణాలు సాగుతున్నాయి? అనే ప్రశ్నలు స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, పంచాయతీ రాజ్ అధికారులు వెంటనే సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, బఫర్ జోన్‌లో నిర్మాణాలు జరిగినట్లు తేలితే వాటిని నిలిపివేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములు, నీటి వనరులు ప్రజల ఆస్తి. వాటి పరిరక్షణ ప్రతి అధికారికి రాజ్యాంగబద్ధమైన బాధ్యత. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలంటే ఆరోపణలపై పారదర్శక విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు

# చేతబడి మూఢనమ్మకాలను నమ్మవద్దు వాట్టోలి గ్రామంలో ఎస్పై సుప్రియ అవగాహన

**భైంసాజూలై 7: మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని ఎస్సై సుప్రియ వాట్టోలి గ్రామ ప్రజలకు సూచించారు. వాట్టోలి గ్రామం లో గుర్తు తెలియని వ్యక్తులు ఓ మనిషి ప్యాంటు తీసుకొని దాని పక్కకు నిమ్మకాయ, గుడ్డు, పసుపు, కుంకుమ వంటి వస్తువులు ఉంచడంతో గ్రామంలో కొంతసేపు ఆందోళన నెలకొంది. ఈ విషయం గమనించిన గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తూ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు గ్రామానికి సందర్శించి గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, అనారోగ్యం లేదా ఇతర సమస్యలు ఎదురైనప్పుడు వాటిని చేతబడికి ఆపాదించకుండా వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. చేతబడి పేరుతో ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకునే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా మూఢనమ్మకాల పేరుతో వేధింపులకు గురిచేసినా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు నిర్వహించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వదంతులను నమ్మకుండా నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. గ్రామంలో శాంతి, సామరస్యాలను కాపాడేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై సుప్రియ విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ప్రధాన కూడళ్లు, వీధులు, దేవాలయాలు, వ్యాపార సముదాయాలు



తదితర కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్సై సుప్రియ గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**ఓటర్ల నమోద ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి**

**కలెక్టర్ దివాకర్ టిఎస్**




**మీడియా టుడే ఎర్రుపాలెం:**

ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) పగడబందీగా అమలు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అధికారుల తో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ప్రక్రియని పేర్కొన్నారు. బూత్ లెవెల్ అధికారులు (బి ఎల్ ఓ)లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వద్ద ఉన్న ఓటరు జాబితా వివరాలను సంబంధిత బి ఎల్ ఓ లకు అందజేసి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిబంధన మేరకు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కే సునీత ఎలిజిబెత్, ఆర్ఐలు రవికుమార్, శిరీష, నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,తల్లపురెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పట్టణ అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ దివాకర్

**మీడియా టుడే మధిర:**



మధిర పట్టణంలోని వేగవంతంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులను అండర్ డ్రైనేజీ నిర్మాణం,అండర్ గ్రౌండ్ కేబుల్ పనులను ఖమ్మం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ మంగళవారం స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలో అలసత్వం వహించవద్దని నిర్ణీత గడువు లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని చేపడుతున్న అభివృద్ధి పనులను అనుకున్న సమయం కన్నా త్వరతిగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్పర్సన్ సామినేని సుజాత,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ ,డెవలప్మెంట్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రంగా శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణవాసులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలు అమ్మిన , రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు

**నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు**

**జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, జూలై 07**

నకిలీ విత్తనాలను విక్రయించినా,రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తరచూ ఇటువంటి కేసుల్లో పట్టుబడే వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హెచ్చరించారుమంగళవారం రోజున పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ లు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎరువుల, విత్తనాల, పురుగుమందుల స్టాక్ రిజిస్టర్స్, విక్రయ రికార్డులు, లైసెన్సులు, నిల్వలు,బిల్ రసీదులను పరిశీలించి మొదలగు అంశాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవడానికి, పోలీస్ , వ్యవసాయఅధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందిన్నారు గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, వారియెక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా, అమ్మిన,రవాణా చేసిన వ్యక్తుల పై పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. రాబోవు నెల రోజులు చాలా కీలకమని జిల్లాలో ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు పై ఉంటుందని జిల్లాలో ఉన్న ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ పై నిఘా ఉంచి నకిలీ విత్తనాల విక్రయాలను, రవాణాను అరికట్టడం జరుగుతుందన్నారు. రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

మీడియా టుడే

బుధవారం, జూలై 8, 2026

# రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ సివి.ఆనంద్

**-వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెంట్ల పంపిణీ.**

**-కమ్యూనిటీ పోలిసింగ్ సీసీ కెమెరాలను వర్చువల్ గా ప్రారంభం.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**




ప్రజలలో, విద్యార్థులు, వాహనదారులలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 'రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని' తెలంగాణ రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్ ప్రారంభించారు. వీటి ద్వారా ప్రాక్టికల్ డెమోలు, సైన్ బోర్డుల గుర్తింపు తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరిస్తూ. పలువురు వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో పోలీసుల భాగస్వామ్యం ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా నేలకొండపల్లి మండల ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న 253 సిసి కెమెరాలను పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి వర్చువల్ గా డీజీపీ ప్రారభించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

# ఆర్మూర్ అభివృద్ధికి ముందడుగు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 7 :**



-వార్డుల సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలి విజ్ఞప్తి ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని పెర్కిట్, ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, త్వరలోనే అన్ని వార్డులలో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉందని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు తెలిపారు. డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.డ్రైనేజీ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. వార్డులలో ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యే హామీపై పలువురు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# భైంసాలో రేపు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

**భైంసా జూలై 7 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



భైంసా పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో నిర్వహించనున్న మరమ్మత్తుల పనుల కారణంగా బుధవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారి చాట్లా మోహన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా సంతోషిమాత్ నగర్, పురాణ బజార్, బట్టి గల్లి, వినాయక్ నగర్, కుంట ఏరియా, రాహుల్ నగర్, రాజీవ్ నగర్, ఓవైసీ నగర్, ఏక్ మినార్, బస్టాండ్ ఏరియా, పూలే నగర్, పిపిరి కాలనీ, గోపాల్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వెల్లడించారు.మరమ్మత్తు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల ప్రజలు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఫిట్నెస్ లేని ప్రైవేటు పాఠశాలల బస్సులను సీజ్ చేయాలి.

**ముదిగొండ వెంకటేశ్వర్లు - ఎమ్.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షుడు**

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**




మంగళవారం నాడు హాలియా మండల విద్యాశాఖ అధికారి రామచంద్రయ్య గారికి ఎమ్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫిట్నెస్ లేని ప్రైవేటు పాఠశాలల బస్సులను తక్షణమే తనిఖీ చేసి వాటిని సీజ్ చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సాగర్ నియోజకవర్గంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని తక్షణమే వాటిపై తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిమళ్ళ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

**మీడియా టుడే ప్రతినిధి**

**నిజామాబాద్ జిల్లా జులై 7 :**




జక్రాన్ పల్లి మండలంలోని బాలనగర్ లో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కల్కి గ్రిట్ ఫోర్స్ కే.జి.ఎఫ్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఈరోజు పిల్లలకు తెలుగు మరియు ఆంగ్ల చేతి వ్రాత పుస్తకాలను అందజేయడం జరిగింది. పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గ్రామ సర్పంచ్ కొమిరే రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఇలాంటి సంస్థలు చేయూతనిస్తే వారి బ్రతుకు బంగారుమయమవుతుందని తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మనోజ్ మాట్లాడుతూ ఇలాంటి గ్రామాల్లో ఇంకా చాలా అవగాహన కార్యక్రమాలు ముందు ముందు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మాధురి, మహేష్, నాగేందర్, మరియు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు సునీత, సుజాత, విట్టల్ రావు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణను వేగవంతం చేయాలి

**-జిల్లా రెవెన్యూ అధికారి నిర్మల.**




**మహబూబ్‌నగర్. జూలై07(మీడియా టుడే ప్రతినిధి):-**
ఆయిల్ పామ్ సాగు విస్తర్ణము పెంపుపై జిల్లా రెవెన్యూ అధికారి ఎ.నిర్మలా మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉద్యానవన, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, మైక్రో ఇరిగేషన్, ప్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జాతీయ వంటనూనెల మిషన్ ఆయిల్ పామ్ ఎన్.ఎం ఈవో పథకం కింద ఆయిల్ పామ్ సాగు విస్తరణను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. గతములో, సాంకేతిక బృందం, భారతీయ ఆయిల్ పామ్ పరిశోధనా సంస్థ వారు మన జిల్లాలో 5,000 ఎకరాల ఆయిల్ పామ్ పంట వేయడానికి అవకాశం ఉన్నదని గుర్తించారు. అందులో ఇప్పటివరకు 4,782 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులోకి వచ్చింది 96 %. ఈ ఆర్థిక సంవత్సరం 2026-27 గాను, 1,500 ఎకరాల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 792 ఎకరాలకు (260 మంది రైతులకు) పరిపాలనా అనుమతులు లభించాయి. అయితే, అందులో 130 ఎకరాలలో 31 మంది రైతులు ఇప్పటివరకు తోటలు నాటడము జరిగిందని, మిగిలిన లక్ష్యం సాధనకైక్షేత్ర స్థాయిలో చర్యలు వేగవంతం చేయాలనీ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె. వేణుగోపాల్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న భారీ సబ్సిడీలు, వివిధ రకాల రాయితీల పథకాలను సుదీర్ఘంగా వివరించారు. సంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ రైతులకు స్థిరమైన, ప్రతి నెలా గ్యారెంటీ ఆదాయాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక సూక్ష్మ నీటి పారుదల (డ్రిప్) సదుపాయం, ప్రభుత్వ కొనుగోలు గ్యారెంటీ మరియు మొక్కల పెంపకానికి ఇచ్చే తోడ్పాటుతో ఆయిల్ పామ్ జిల్లా వ్యవసాయ ముఖచిత్రాన్ని మార్చబోతోందని అన్నారు. సాగు విస్తరణను మరింత వేగవంతం చేసేందుకు ఉద్యానవన అధికారులు మరియు ఉద్యాన విస్తరణ అధికారులకు నియోజకవర్గాల వారీగా స్పష్టమైన డిపార్ట్మెంట్ లక్ష్యాలను ఆయన నిర్దేశించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడంలో వ్యవసాయ శాఖ కీలక పాత్ర పోషించాలన్నారు. అందుబాటులో నీటి వనరులు కలిగి ఉన్న రైతులను గుర్తించి, వారిని ఆయిల్ పామ్ వైపు మళ్లించే బాధ్యతను అసిస్టెంట్ అగ్రికల్చర్ డైరెక్టర్లు మండల వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు తీసుకోవాలని ఆదేశిస్తూ వారికి ప్రత్యేక గ్రామాల వారీగా లక్ష్యాలను ఖరారు చేశారు.సహకార సంఘాల అనుసంధానంపై జిల్లా సహకార అధికారి కృష్ణ మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన ఆర్థిక సాయం, ఎరువులు మరియు పెట్టుబడి మద్దతును అందించేందుకు గల మార్గాలను వివరించారు. ఆయిల్ పామ్ రైతులకు ప్యాక్స్ నెట్‌వర్క్ ఎంతగానో తోడ్పడుతుందని చెబుతూ, ప్యాక్స్ సీఈఓ లకు సాగు నమోదుకు సంబంధించిన నిర్దేశిత బాధ్యతలను అప్పగించారు.సమావేశ ముగింపు సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిఎ. నిర్మల మాట్లాడుతూ, అధికారులు ఎవరూ వ్యక్తిగతంగా కాకుండా ఉద్యానవన, వ్యవసాయ, సహకార శాఖలు ఒకే తాటిపైకి వచ్చి సమన్వయంతో పని చేయాలని సూచించారు . ప్రతి వారం శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాల ప్రగతిని జిల్లా కలెక్టర్ గారు సమీక్షిస్తారని, రైతుల దరఖాస్తుల నమోదు నుండి డ్రిప్ పరికరాల అమరిక వరకు ప్రతీ దశలోనూ అధికారులు రైతులకు అండగా నిలవాలని స్పష్టం చేశారు. లాభదాయకమైన ఈ ఆయిల్ పామ్ సాగును జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమన్వయ సమావేశంలో జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు వ్యవసాయ అధికారులు ఉద్యాన అధికారులు హెచ్ ఓ ఎస్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఉద్యాన విస్తరణ అధికారులు ఏచ్.ఈ. ఓ. ఎస్ మరియు వివిధ ప్యాక్ పిఎసిఎస్ సొసైటీల సీఈఓ లు , డ్రిప్, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - మన స్త్రీనిధి యాప్ వినియోగాన్ని విస్తృతం చేయాలి**

**రుణాల దుర్వినియోగం, మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, మండల ఏపీఎంలతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే, జూలై 07 :**




స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీ, మన స్త్రీనిధి యాప్ వినియోగం రుణాల దుర్వినియోగం, మోసాలపై కఠిన చర్యలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. స్త్రీనిధి ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న రుణాల పంపిణీ, రికవరీ, రుణాల దుర్వినియోగంపై తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై గ్రామీణా భివృద్ధి శాఖ అధికారులు, మండల ఏపీఎంలతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు స్త్రీనిధి తోడ్పడుతుందని, సంఘాలకు అవసరమైన రుణాలు సకాలంలో అందేలా చూడడంతో పాటు, మండలాల వారీగా పనితీరు నిరంతరం సమీక్షిస్తూ లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీనిధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.113 కోట్ల వార్షిక రుణ లక్ష్యం కేటాయించబడిందని, లక్ష్య సాధనలో వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాలను గుర్తించి వేగంగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అధికారులు సమన్వయం తో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో రికవరీ శాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జీరో రికవరీ ఉన్న స్వయం సహాయక సంఘాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంబంధిత మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సంఘాలతో సమావేశాలు నిర్వహించి, బకాయిల వసూళ్లపై అవగాహన కల్పించాలని సూచించారు. రుణాల దుర్వినియోగం, మోసాలకు సంబంధించిన కేసులపై నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, చట్టపరమైన చర్యలు తీసుకుని, వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాల ఉత్పత్తి, గొర్రెల పెంపకం, బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ, మదర్ యూనిట్లు, క్యాంటీన్లు, పీఎంఎఫ్ఎంఈ, గృహ మరమ్మతులు, రూఫ్‌టాప్ సోలార్, ఈ-బైక్‌లు, ఈ-ఆటోలు వంటి జీవనోపాధి కార్యక్రమాలకు అర్హులైన సంఘాలను ప్రోత్సహించి మరింత మందికి రుణాలు అందేలా చూడాలని సూచించారు.మన స్త్రీనిధి మొబైల్ యాప్ వినియోగాన్ని విస్తృతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు యాప్‌ను వినియోగించేలా అవగాహన కల్పించాలని, యాప్ ద్వారా రుణ వివరాలు, ఈఎంఐలు, చెల్లింపులు, పొదుపు వివరాలు, బీమా సమాచారం తదితర సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు.ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పశు సంవర్ధక శాఖ రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మత్స్య శాఖ అధికారి సౌజన్య, పంచాయితీ అధికారి జయశీల, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, డీపీఎంలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# 25 వ వార్డ్ BRS కౌన్సిల్లెర్ మోహన్ యాదవ్ పై 22వ వార్డ్ కౌన్సిల్లెర్ భర్త వంట భాస్కర్ దౌర్జన్యం

**పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 07 )**

గద్వాల పట్టణంలోని25 వ వార్డ్ కౌన్సిల్లెర్ మోహన్ యాదవ్ కు ఫోన్ చేసి బూతులు మాట్లాడుతూ చంపేస్తానంటూ బెదిరించిన కాంగ్రెస్ నాయకుడు కౌన్సిల్లెర్ భర్త వంట భాస్కర్ 25 వార్డ్ సమస్యల పై కమిషనర్కు చైర్మన్ కి పిర్యాదు చేస్తే ఫోన్ చేసి నానా బూతులు మాట్లాడిన వార్డ్ కౌన్సిల్లెర్ భర్త వంట భాస్కర్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీసులకు 25 వార్డ్ కౌన్సిల్లెర్ మోహన్ యాదవ్ పిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రజల తరపున ప్రతినిధిగా ఉన్న కౌన్సిల్లెర్ మోహన్ యాదవ్ పై కాంగ్రేస్ నాయకుడు ఎవరి అండతో రెచ్చిపోయి మాట్లాడాడో ప్రజలందరికీ తెలుసని దీ=బా కౌన్సిల్లెర్ లు విమర్శించారు రాజకీయాలు ఆరోగ్యకర వాతావరణం లో ఉండాలని రౌడి రాజకీయాలకు ఆజ్యం పోయారాదని కౌన్సిల్లెర్ పులిపాటి వెంకటేష్ విమర్శించారు నోరా లేక అది మురికి కాలువనా నానా భూతులు తిడుతూ చంపేస్తా మీరు ఏమి చేసుకుంటారు మీరు మా పార్టీనా మీ వార్డ్ ల్లో ఏ అభివృద్ధి చెయ్యం మీ దీ=బా కౌన్సిల్లెర్ ల అంతు చూస్తాం అంటూ మాట్లాడిన కాంగ్రెస్ నాయకుడు వంట భాస్కర్ తీరు రౌడీలా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తుంది గతంలో కూడ తోటి కౌన్సిల్లెర్ ఇంటి పై దాడి చేసి ఇబ్బందులకు గురి చేసిన చరిత్ర ఈ నాయకుడిది ఇలాంటి వారిని పెంచి పోషిస్తున్న కాంగ్రేస్ అధిష్టానంకు సిగ్గుండాలని కౌన్సిల్లెర్ మోహన్ యాదవ్ తీవ్రంగా విమర్శించారుప్రజా సమస్యలపై,కౌన్సిల్లెర్ హక్కులపై ప్రశ్నించిన ప్రతి సారి అధికారులపై ఒత్తిడి తెచ్చి దీ=బా కౌన్సిల్లెర్ లు నాయకుల పై కేసులు పెడుతున్న విషయాన్ని గద్వాల పట్టణ ప్రజలు గమనిస్తున్నారు అన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని కౌన్సిల్లెర్ ౧చీ= జగదీశ్ హెచ్చరించారు కౌన్సిల్లెర్ గా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి కాంగ్రెస్ కౌన్సిల్ వ్యవహరిస్తున్న తీరు కో ఆప్షన్ ఎన్నికల్లో వ్యవహరించిన తీరు,మొన్న జరిగిన వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ షాప్ ల టెండర్ లలో మీరు నిర్వహించిన తీరు మున్సిపల్ కౌన్సిల్ కె సిగ్గుచేటని అని తీవ్రంగా విమర్శించారు ప్రజా ప్రతినిధి గా ఎన్నికైన కౌన్సిల్ సబ్యులకు వారి హక్కులకు భంగం కలిగినప్పుడు చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మొత్తం కౌన్సిల్ సబ్యులకు ఉంటుందని ఇప్పుడున్న కౌన్సిల్ గమనించుకోవలని తెలుపుతున్నాము అని అన్నారు బెదిరింపులు దౌర్జనానికి, కేసులకు భయపడేది లేదని ప్రజల తరపున ప్రజల పక్షాన గద్వాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామని అధికార పార్టీ ఎటువంటి ఇబ్బందులకు గురిచేసిన బయపడేదిలేదని హెచ్చరిస్తున్నాం తస్మాత్ జాగ్రత్త అంటూ కాంగ్రెస్ నాయకులపై దీ=బా నాయకులు తీవ్రంగా మండిపడ్డారు

# కేజీబీవీ కల్వకుర్తి పాఠశాలను సందర్శించిన డీఈఓ రమేష్ కుమార్

**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచన**

**మీడియాటుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 07**

జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రమేష్ కుమార్ మంగళవారం కల్వకుర్తిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేస్తూ విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోషకాహారం అందించాలన్నారు. వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని ఆదేశించారు. అనంతరం పాఠశాల నిర్వహణ, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాస్టల్ నిర్వహణపై ఆరా తీశారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్, పాఠశాల ప్రత్యేక అధికారిని రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జగదేవపూర్‌కు గౌరవం

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివలక్ష్మి

**జగదేవ్ పూర్ :జులై 07, (మీడియా టుడే)**



జగదేవపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు ఇమ్మడి శివలక్ష్మి కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి ఆమెకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.నియామక పత్రం అందుకున్న అనంతరం శివలక్ష్మి మాట్లాడుతూ, పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలతో కలిసి శ్రమిస్తానని పేర్కొన్నారు.ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామచంద్రరావు నాయకత్వానికి ఏడాదిరామాలయంలో ప్రత్యేక పూజలు

**పార్టీ మరింత బలోపేతం కావాలని కోదాడలో బీజేపీ నేతల విశేష ప్రార్థనలు**

**కోదాడ, జూలై 07 (మీడియా టుడే)–:**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నారపరాజు రామచంద్ర రావు బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా కోదాడ పట్టణంలోని శ్రీరామాల యంలో మంగళవారం బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత చేరువై ప్రజాసేవలో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో విశేష పూజలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామచంద్రరావు నాయకత్వంలో తెలంగాణలో పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతమవు తోందని పేర్కొన్నారు. కార్యకర్తల సమన్వయంతో పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు కృషి కొనసాగుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని పార్టీ విజయాలను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ జాయింట్ కన్వీనర్ వనం సుజాత, నల్గొండ జిల్లా కో–కన్వీనర్ కర్ర జానకిరామ్ రెడ్డి, ఎండోమెంట్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ బాణాల సాయి శర్మ, ఓరుగంటి కిట్టు, సూర్యాపేట జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు జనార్దన్, కోదాడ పట్టణ అధ్యక్షుడు గోదేసు లక్ష్మణ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం

**ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న తాడూరి మహేష్ గౌడ్, సరిత, దంపతులు**

**మర్కుక్,జులై 07 (మీడియా టుడే ):**



మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత తొమ్మిది రోజులుగా సాగుతున్ననాభిశిలా పండగ ఉత్సవాలు, గ్రామ దేవతల పండుగ అత్యంత వైభవంగా కొనసాగుతు న్నాయి. ఇందులో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం తాడూరి మహేష్ గౌడ్, సరిత, దంపతుల చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకను కళ్లారా చూసేందుకు పాములపర్తితో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా బీజేపీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్, సరిత, మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అమ్మవారి దయతో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు బాగా పండాలని, గ్రామం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొని ఈ గ్రామ పండుగను ఇంతటి ఘనంగా విజయవంతం చేసినందుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మురికి అరుణ – శ్యామ్ సుందర్ రావుల సహకారంతో భక్తులందరికీ భారీగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గచ్చుబాయ్ వెంకటేష్ గౌడ్, తాడూరి చంద్రం గౌడ్, తాడూరి సుధాకర్ గౌడ్, కొంచముల రాజేష్ గౌడ్, మాజీ ఎంపీపీ పండు గౌడ్, కొంచముల స్వామి, గౌడ సంఘ సభ్యులు,పాములపర్తి గ్రామ పెద్దలు, గౌడ సంఘం ప్రతినిధులు, సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు, యువత ఉపాధి అవకాశాలే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు మిషన్ల పంపిణీ**

**- సీసీ, తారు రోడ్ల పనుల పరిశీలన -- రూ.47 కోట్ల ఏటీసీ భవన నిర్మాణ స్థల పరిశీలన**

నారాయణఖేడ్, జూలై 7:



మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం నిర్వహించిన 45 రోజుల కుట్టు శిక్షణను పూర్తి చేసిన మహిళలకు మంగళవారం స్థానిక బాలసదనంలో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు గృహిణులుగానే పరిమితం కాకుండా స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం శిక్షణతో పాటు కుట్టు మిషన్లను అందజేస్తోందన్నారు.అనంతరం ఖేడ్ మండలం తుర్కపల్లి, పోతన్‌పల్లి (ఆర్) గ్రామాల్లో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. తుర్కపల్లి--కద్పల్ తారు రోడ్డు పనులను పరిశీలించారు. అలాగే ఈనెల 9న కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనున్న రూ.47 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఏటీసీ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.ఏటీసీ కేంద్రం ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో మహిళా, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి లలిత కుమారి, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సఖి కేంద్రం సమన్వయకర్త కల్పన, మున్సిపల్ ఉపాధ్యక్షుడు దారం శంకర్, కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

**-ఖమ్మం కమిషనరేట్ పోలీసుల విధులు అభినందనీయం**

**-ఖమ్మం సీపీ సునీల్ దత్ కు అభినందనలు - ఖమ్మలో మీడియా సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం జిల్లా పరిరక్షణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ జిల్లాలో పర్యటించిన అనంతరం ఖమ్మం లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసు కుంటు న్నామని, ఖమ్మం కమిషనరేట్ పోలీసుల విధులు భేష్ అని అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.నిన్న భద్రాచలంలో పర్యటించానని, ఎస్ హెచ్ ఓ, అంతకంటే ఎక్కువ స్థాయిలో ఉన్న అధికారులతో సమావేశం ఏర్పాటు చేశాం అన్నారు. ఎస్ హెచ్ ఓ, ఎస్ఐ లు వారి ఇబ్బందులు ఏంటి అని అడిగి తెలుసుకున్నానన్నారు. కొన్ని రోజుల క్రితం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు వెల్లడించారు. ఎఫెక్టివ్, గట్టిగా పోలీసులు తమ విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పాం అన్నారు. బేసిక్ పోలీస్ అంటాం, మాకు అకాడమీ లో చెప్పారని, గ్రామాలను పట్టణాలను సందర్శించడం,మా సిబ్బందితో మాట్లాడటం జరిగిందన్నారు. 3 నుండి 5 వరకు అందరూ కూడా అందుబాటులో ఉండాలని ఆదేశించాం అన్నారు. నేరస్తులను అరెస్ట్ చేస్తే సరిపోదు, ఛార్జ్ షీట్ వేయడం, కోర్టు లో హాజరవడం, దానివలన కష్టం చేస్తే వృధా కాకుండా ఒక ఫలితం చూస్తాం అన్నారు.కీలకమైన అంశం పైన దృష్టి మళ్ళింది, పని భారం, లా అండ్ ఆర్డర్ వలన ఈ పరిస్థితి వచ్చిందన్నారు.డే, నైట్ పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని, ఖమ్మం కమిషనరేట్ తీరుతో సంతోషంగా ఉన్నాను అని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో తెలంగాణ పోలీసులు ముందంజలో ఉన్నారన్నారు .ఏఐ పోలీసింగ్ అంశాల్లో ఎలా వాడుకోవాలో ట్రైనింగ్ ఇచ్చి ప్రయాణిస్తున్నాం అని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పై కొన్ని అంశాలలో దృష్టి సారించాం అన్నారు.నార్కోటిక్ అంశాల వలన ముప్పు వాటిల్లే అవకాశం ఉంది, అందుకే దానిపై దృష్టి సారిస్తున్నాం అన్నారు.నార్కోటిక్ పై యుద్ధంలా పని చేయాలని, కొన్ని రాష్ట్రాలు పేరు చెప్పను కానీ ఆ రాష్ట్రాలు ఎంతో ముందుండేవి, కానీ నార్కోటిక్స్ కి అలవాటు పడి వెనక్కు వెళ్తున్నాయన్నారు.మన బోర్డర్ జిల్లాలో నేను పర్యటిస్తున్నాను, ఇక్కడ మన రాష్ట్రాన్ని రక్షణ కవచం లా పని చేయాలన్నారు.ఇక్కడ నేరస్థుల పై కఠిన చర్యలు తీసుకుని, పీడీ యాక్ట్ వంటివి వేస్తే అవి అదుపులోకి వస్తాయని అన్నారు.వీటిని నిర్వహించడం లో ఖమ్మం పోలీసులు ముందంజలో ఉన్నారు వారిని నేను అభినందిస్తున్నాను అని చెప్పారు. సైబర్ క్రైమ్ ఎక్కువ అవుతున్నాయి, దాని కోసం ఖమ్మం లో సైబర్ క్రైమ్ ఆఫీస్ ఏర్పాటు చేశాం అన్నారు.గత మూడు సంవత్సరాలు చూస్తే ఆస్తుల నేరాలు అదుపులో ఉన్నాయన్నారు.అధికారులు అందరూ కూడా కోర్టులలో పాల్గొనాలి, మెజిస్ట్రేట్ తో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నారు.ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు మంచిగా పని చేస్తున్నారన్నారు.సీసీ కెమెరా ఫీడ్ బ్యాక్ బాగా వినియోగిస్తున్నారు, వారిని కూడా అభినందిస్తున్నాను అని వెల్లడించారు.

# నాలుగు లేన్ల రహదారులతో వేగవంతమైన అభివృద్ధి

**ఇబ్రహీంపట్నం అభివృద్ధికి మరో ముందడుగు.. రూ.338 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన**

**రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి - ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

**రహదారుల అభివృద్ధితో ప్రాంతీయ ప్రగతికి ఊతం - మూడు నియోజకవర్గాలకు భారీ వరం**



**ఇబ్రహీంపట్నం,జూలై 7(మీడియా టుడే):** రూ.338 కోట్ల వ్యయంతో ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరం నియోజకవర్గాల్లో హైబ్రిడ్ అన్యుటీ మోడల్ (హామ్) విధానంలో చేపట్టనున్న ఆధునిక నాలుగు లేన్ల రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఆయనతో పాటు పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు.అనంతరం జరిగిన సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇప్పటికే రూ.85 కోట్ల విలువైన రహదారి పనులు పూర్తయ్యాయని, మరో రూ.275 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అదనంగా రూ.100 కోట్ల విలువైన కొత్త రహదారి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడిం చారు. ఎంపీ చామల కిరణ్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రహదారులు, డ్రైనేజీల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. లక్ష్మిరెడ్డిపాలెం వద్ద ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి రూ.338 కోట్ల రహదారి పనులు మంజూరు కావడం చారిత్రాత్మ కమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో 200 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, రహదారుల విస్తరణ, రూ.2,300 కోట్లతో సమీకృత మార్కెట్ ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతు న్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఏవిఎన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, కొత్త కురుమ శివకుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు పొందిన సదానందం గౌడుని సన్మానించిన ఏమ్మెల్సీ డా.అద్దంకి దయాకర్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గం జులై 07**

సామాజిక విద్యావేత్త అయిల్ సదానందం గౌడు గారికి యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీచే చెన్నై లోని భారతీయ విద్యా భవన్‌లో గౌరవ డాక్టరేట్ పురస్కారం పొందిన సందర్భంగా తెలంగాణ ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ సామాజిక విద్యావేత్త ,నీతి నిజాయితీ, అంకితభావంతో సదానందం గౌడు చేసిన కృషి కి డాక్టరేట్ పురస్కారంతో గౌరవించడం మన తెలంగాణ ప్రాంతానికి గర్వకారణం అని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి తాలూకా, తలకొండపల్లి మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో సదానందం గౌడు జన్మించారు. చిన్నతనం నుండే ప్రభుత్వ హాస్టల్లో మంచిగా చదువుకోని ప్రసిద్ధ ఉస్మానియా యూనివర్సిటీలో MA,MPhil,B.Ed,SET ఫస్టు క్లాసులో పట్టా పొందారు.విద్యా రంగంలో గత 26 ఏండ్లుగా లెక్చరర్ గా వారు చేసిన సేవలు ,పర్యావరణ పరిరక్షణకై చేసిన కృషి, సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేశారని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలోకి ఎదగాలని అద్దంకి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్,మాఖీ రాష్ట్ర ప్రెసిడెంట్ రామకృష్ణయ్య, జంగయ్య, గోపాల్, ఫిజిక్స్ అరుణ్ కుమార్ , కరుణాకర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎక్లాస్ ఖాన్ పేట తండాలో ఘనంగా శ్రీ సీత్లా భవాని సంప్రదాయ పండుగ

**గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా వేడుకలు**

**నడిగూడెం, జూలై 07 (మీడియా టుడే )–:** నడిగూడెం మండలంలోని ఎక్లాస్ ఖాన్ పేట తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సీత్లా భవాని సంప్రదాయ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించారు. బంజారా గిరిజనుల విశిష్ట సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ పండుగలో తండా ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.బంజారా సంప్రదాయం ప్రకారం ఆషాఢ మాసంలో నిర్వహించే ఈ పండుగను గ్రామ ప్రజల ఆరోగ్యం, పశుసంపద రక్షణ, సకాలంలో వర్షాలు, వ్యవసాయాభివృద్ధి, పాడిపంటల సమృద్ధి మరియు గ్రామ శ్రేయస్సు కోసం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ సందర్భంగా తండాకు చెందిన ఆడపడుచులు సంప్రదాయ గిరిజన వేషధారణలో అమ్మవారికి బోనాలు సమర్పించి, తమ కుటుంబాల్లో సుఖసంతో షాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తండా పెద్దలు సంప్రదాయ ఆచారాల ప్రకారం అమ్మవారికి కోడిపుంజులను బలి సమర్పించి, గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, పాడిపంటలు అభివృద్ధి చెందాలని, పశుసంపద వృద్ధి చెందాలని, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు .పండుగలో భాగంగా బంజారా జానపద విశ్వాసం ప్రకారం సప్త భవానులను (ఏడు మాతృదేవతలను) ప్రత్యేకంగా పూజించి, తండా ప్రజల సంక్షేమం, శాంతి, సుభిక్షం కోసం సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. డోలు, దప్పుల నాదాల మధ్య సంప్రదాయ గేయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంతోతండా భక్తి పారవశ్యంతో కళకళలాడింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి ధరావత్ వరలక్ష్మి -- డా. వెంకట రమణ మాట్లాడుతూ, శ్రీ సీత్లా భవాని పండుగ బంజారా గిరిజనుల సాంస్కృతిక వారసత్వానికి, సామాజిక ఐక్యతకు, ప్రకృతి పట్ల గౌరవానికి ప్రతీక అని అన్నారు. శతాబ్దాలుగా బంజారా సమాజం ఈ పండుగను ఆరోగ్యం, పశుసంపద రక్షణ, గ్రామ శ్రేయస్సు కోసం నిర్వహిస్తూ వస్తోందని, నేటి తరానికి ఈ సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజే యడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.అలాగే, ప్రపంచీకరణ ప్రభావంతో అనేక గిరిజన సంప్రదాయాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో యువత తమ సంస్కృతి, ఆచారాలు, భాష, జానపద కళలను పరిరక్షించి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. గిరిజనుల సంప్రదాయ పండుగలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలు మాత్రమే కాకుండా సామాజిక ఐక్యత, సాంస్కృతిక పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ, సమాజ సంక్షేమానికి ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లోని



బంజారా మరియు ఇతర గిరిజన సమాజాలు శ్రీ సీత్లా భవాని పండుగను ఒకే రోజున భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం గిరిజనుల సాంస్కృతిక ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. గిరిజనుల విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు తగిన గౌరవం కల్పించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సీత్లా భవాని పండుగను రాష్ట్ర స్థాయి గిరిజన సంప్రదాయ పండుగగా అధికారికంగా గుర్తించి, పండుగ రోజున రాష్ట్ర ప్రభుత్వ సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తండా ఉపసర్పంచ్ శ్రీమతి బానోతు ప్రమీల, వార్డు సభ్యులు అమ్రు, మధార్ శివ, కౌసల్య, భద్రు, వెంకన్నలాలు, తండా పెద్దలు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ఇబ్రహీంపట్నం, యాచారం బస్ స్టేషన్లకు టెండర్లు

**ఇబ్రహీంపట్నం, జూలై 7(మీడియా టుడే):** టీజీఎస్ఆర్టీసీఇబ్రహీంపట్నండిపో పరిధిలోని ఇబ్రహీం పట్నం, యాచారం బస్ స్టేషన్లలోని వాణిజ్య స్టాల్స్ నిర్వహణకు సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ సుజాత తెలిపారు.ఆసక్తి గల వారు జూలై 16 వరకు హైదరాబాద్ రీజియన్ కార్యాలయం, కాచిగూడలో టెండర్ దరఖాస్తులను పొందవచ్చని, పూర్తిచేసిన దరఖాస్తులను అవసరమైన పత్రాలు, ఈఎండీతో కలిసి జూలై 17 మధ్యాహ్నం 2 గంటలలోపు సమర్పించాలని సూచించారు. టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తెరవనున్నట్లు తెలిపారు.స్థానిక వ్యాపారవేత్తలు, యువత, మహిళా పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టెండర్ ప్రక్రియలో పాల్గొనాలని డిపో మేనేజర్ సుజాత విజ్ఞప్తి చేశారు.

# కళ్యాణ మండపానికి విరాళము

**నడిగూడెం, జూలై 07 (మీడియా టుడే )–**



స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. కోదాడకు చెందిన దస్తావేజులేకరి నండూరి సత్యనారాయణరాజు, ఆయన కుమారుడు నండూరి వెంకట సాయి గోపాల్ రూ .10,116 రూపాయలు మంగళవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం, సభ్యులు వందనపు సూర్య ప్రకాశరావు, వందనపు మోహన్ రావు, కొండ వెంకటేశ్వర్లు, చెన్నూరు వెంకటేశ్వర్లు, గజ్జి అప్పారావు, దివ్వెల శ్రీనివాసరావు, ఉపేందర్, చెన్నూరు లోకేశ్వరరావు, వందనపు దయాకర్,బుస్సా మహేష్, మూర్తి, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి

## MRPS మండల అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ

**మర్కుకు జులై 7 మీడియా టుడే**



సిద్ధిపేట జిల్లా మార్కుక్ మండల కేంద్రంలో వీ꠰ారా 32 వ ఆవిర్భావ వేడుకలను వీ꠰ారా అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రంలో అధ్యక్షులు మొండి రమేష్ మాట్లాడుతూ దళితులు రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఆలాగే కులం పేరుతొ జాతిని కించపరిచినపుడు దళితులందరు ఐక్యంగా పోరాడాలన్నారు. వర్గీకరణ పలాలను యువత అంధుపుచ్చుకోవాలన్నారు ఆలాగే పదశ్రీ మందకృష్ణ మదగ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీ꠰ారా సీనియర్ నాయకులు జాలని యాదగిరి మాదిగ మాట్లాతు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ భరతదేశంలోనే 32 సంవత్సరాల వీ꠰ారా ఉద్యమ పోరాటం చాలా గొప్పద్దన్నారు కేవలం దళితుల కోసమే కాకుండా అన్ని రకాల కులాల కోసం వీ꠰ారా పోరాటం చేసిందాన్నారు .వీ꠰ారా పోరాటం వాళ్ళ చాలా రకాల ఫలితాలను సాధించిందన్నారు కుల వివక్షగాను తొలగించేందుకు ఒక్కటవాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్రోల నర్సింలు, ఇసుకంటి బాబు ,శ్యాంసుందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వర్షిత స్వామి, జాలని రమేష్, రాజశేఖర్ అనురాధ, యాదగిరి, ప్రశాంత్, రామచంద్రం, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# గణపతి సముద్రంలో రిజర్వాయర్ పరిధిలో జులై 1 నుండి ఆగస్టు 31 వరకు చేపలను పట్టడం ప్రత్యేక నియంత్రణలు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి వై విజయ్ కుమార్

**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే జూలై 7**



గణపురం మండలం గణప సముద్రం రిజర్వాయర్ పరిధిలో 2026 సంవత్సరం జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు వరదల నేపథ్యంలో చేపల పట్టడంపై ప్రత్యేక నియంత్రణలు అమల్లో ఉంటాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి వై. విజయ్ కుమార్ తెలిపారు.జిల్లా మత్స్యశాఖ అధికారి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా లోని జలాశయల పరిధిలో వరదల కారణంగా చేపల వనరుల సంరక్షణ, చేప పిల్లల అభివృద్ధి మరియు మత్స్య సంపద పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు జూలై 1 నుంచి ఆగస్టు 31, 2026 వరకు రెండు నెలల పాటు గోదావరి జలాశయంలో చేపల వేట, చేప పిల్లల సేకరణ, రవాణా విక్రయాలపై నిషేధం విధించినట్లు తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై తెలంగాణ ఇన్ల్యాండ్ ఫిషరీస్ చట్టం--1976 సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే, సంబంధిత అధికారులు, మత్స్యకార సహకార సంఘాలు, గ్రామస్థులు ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేసి చేపల వనరుల సంరక్షణకు సహకరించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి విజ్ఞప్తి చేశారు. వరదల అనంతరం చేపల ఉత్పత్తి పెరిగి మత్స్యకారులకు దీర్ఘకాలంలో అధిక ప్రయోజనం చేకూరేలా ఈ చర్యలు దోహదపడతాయని తెలిపారు.

# పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తా : ముప్పా రామారావు

## నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:**
**దమ్మాయిగూడ : జూలై 07**



డివిజన్ లో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ శాయశక్తులా కృషి చేస్తానని దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ముప్పా రామారావు అన్నారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మంగళవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముప్పా రామారావు మాట్లాడుతూ.. దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం తనకు గౌరవంగా భావిస్తున్నానని ముప్పా రామారావు అన్నారు. తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేస్తానన్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ దమ్మాయిగూడలో కాంగ్రెస్‌ను మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ముప్పా రామారావు స్పష్టం చేశారు.ఫోటో రైటప్: రామారావు కు నియామక పత్రాన్ని అందజేస్తున్న డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

# గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్--ఓరియంటేషన్

**భైంసా జులై 07 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**




గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్--ఓరియంటేషన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలోని విద్యా వనరులు, గ్రంథాలయం, ఇంగ్లీష్ ల్యాబ్, టీఎస్‌కేసీ (టాఖజ) వంటి సదుపాయాలను వినియోగించుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ముఖ్య అతిథి శ్రీ రాథోడ్ విజేష్ కుమార్ కళాశాల విద్యా ప్రమాణాలను ప్రశంసిస్తూ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ డా. రఘునాథ్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. రవికుమార్ విద్యార్థులకు కళాశాల అకాడమిక్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిగ్రీ చదవాలి అనుకుంటున్న విద్యార్థులకు రెడ్డి జాగృతి చేయూత

## రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవరెడ్డి



**మీడియా టుడే, జూలై0 ఆలేరు ఆర్సీ:**

విద్యాదానం అనేది ఈ భూ ప్రపంచం మీద అన్నిటికంటే ఉత్తమమైన దానం.ఒక వ్యక్తి విద్యావంతు డుగా పరిపూర్ణుడైతే ఒక కుటుంబం మొత్తం తన పేదరికందూరం పెట్టగలు గుతుంది. అటువంటి మహోన్నతమై నటు వంటి ప్రతి ఒక్కరి జీవితంలో అవసరమైనటువంటి విద్యను కులం పేరు చెప్పి దూరం చేయటం అనేది బహుశామన భారతదేశంలోనే జరుగుతున్నది. ప్రతిభావం తులకు సమాన అవకాశాలను అందించడం ద్వారా దేశ పునాదులు బలపడతాయన్న నిజాన్ని తెలుసుకోలేకపోతున్న టువంటి మన ప్రభుత్వాలు మన దేశానికి తీరని నష్టాన్ని తీసుకువస్తున్నాయి.ఆ కారణంగానే ప్రతిభావంతులకు కులం పేరుతో అవకాశాలను దూరం చేస్తున్న కారణంగా మేధో వలసలతో ఇతర దేశాలకు మన మేధావుల సేవలు ఉపయోగపడేలా చేస్తున్నటువంటి మన ప్రభుత్వ తీరు ఎప్పటికీ మారుతుందో మనకు తెలియదు.కానీ ఈలోపు జరగాల్సిన నష్టం జరిగిపోతూ ఉంది.ఆ నష్టాన్ని భర్తీ చేయడంలో భాగంగా రెడ్డి జాతి ఔన్నత్యం కోసం ఉన్నతి కోసం విద్యలో ప్రతిభ ఉండి అవకాశం లేక వెనకబడిపోతున్న కుటుంబాలకు చేయూత అందించాలని ఒక సంకల్పంతో 10 సంవత్సరాల రెడ్డి జాగృతి పోరాట ప్రస్థానంలో రెడ్ల హక్కుల కోసం నిరంతర పోరాటంతో పాటు మరొక ఆలోచన కూడా చేసింది.ఇప్పుడే మొదలైన ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ లో 70 శాతం ఉత్తీర్ణత పొంది ఫీజులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రెడ్డి కుటుంబాలకు చేయూత అందించడంలో భాగంగా మీ ముందుకు ఒక అద్భుత అవకాశాన్ని తీసుకువచ్చింది రెడ్డి జాగృతి.డిగ్రీకి సంబంధించిన మూడు సంవత్సరాల ఫీజులో అర్ధ భాగం విద్యార్థి కట్టుకున్నట్ల యితే మిగిలిన అర్ధ భాగం రెడ్డి జాగృతి కట్టడానికి సిద్ధంగా ఉంది.ఈ మూడు సంవత్సరాలు ఫీజులో అర్ధ భాగం కట్టడంతో పాటు ప్లేస్మెంట్ కూడా ఆ విద్యా సంస్థ మీద నమ్మకంతో రెడ్డి జాగృతి బాధ్యతగా తీసుకుంటుంది. మన పిల్లలను విద్యతో పాటు ఉద్యోగానికి అవసరమైనటువంటి నైపుణ్యతను, సాంకేతికతను నేర్పి ఒక పరిపూర్ణ విద్యార్థిగా, సమర్థుడిగా తీర్చిదిద్దడంలో చేయి తిరిగిన ఒక అత్యున్నత విద్యాసంస్థలో చదివిద్దాం రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో సగభాగం ఫీజు కట్టడానికి ఈ క్రింద డిగ్రీ కోర్సులు వివరాలు ఉన్నాయి. ఎంపిసీ విద్యార్థులతో పాటు బైపిసీ విద్యార్థులు కూడా అర్హులు:బిసిఏ (బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్), బిసిఏ (డాటా సైన్స్),ఎంపిసీ విద్యార్థులు అర్హులు: బిఎస్సీ(కంప్యూటర్ సైన్స్ అండ్ అర్టీఫిషల్ ఇంటలిజెన్స్), బిఎస్సీ(కంప్యూటర్ సైన్స్ అండ్ డాటా సైన్స్),"ఇంటర్మీడియట్ ఏ గ్రూపు వారైనా చేసే కోర్సులు ఈ క్రింద పేర్కొన్నవి":బిబిఎ (బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్), బిబిఏ(బ్యాచిలర్ఆఫ్‌బిజినెస్అనలేటిక్స్) బిఏ(బ్యాచిలర్ఆఫ్ డిజిటల్ మార్కెటింగ్), బికామ్ (కంప్యూటర్ అప్లికేషన్స్) ,బికామ్( బిజినెస్ అనలేటిక్స్),"ెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవరెడ్డి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ను సమర్థంగా అమలు చేయాలి**

**రేపటి నుంచి జిల్లాల్లో సర్పంచులు, కార్యదర్శులు, అధికారులకు మూడు రోజుల సమగ్ర శిక్షణ**

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా జులై07(మీడియా టుడే)**

గ్రామ పంచాయతీలను ఆర్థికంగా, పరిపాలనాపరంగా బలోపేతం చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు.మంగళవారం, హైదరాబాదు నుంచి గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు, 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, గ్రామస్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్ని జిల్లాల కలెక్టర్లు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామం తన అవసరాలను స్వయంగా గుర్తించి, దీర్ఘకాలిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారుల చూడాలన్నారు.గ్రామస్థాయిలో ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజల ప్రయోజనాల కోసమే వినియోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా నిధులు ఖర్చు చేయరాదని స్పష్టం చేశారు. నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని ఆదేశించారు.16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై ప్రతి సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శికి పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. నిధుల వినియోగ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలని, గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతలు నిర్ణయించాలన్నారు.రేపటి నుంచి జిల్లాల వారీగా మూడు రోజుల పాటు సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులకు సమగ్ర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి తెలిపారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, గ్రామ పాలన, ఆర్థిక నిర్వహణ, చట్టపరమైన అంశాలపై విస్తృతంగా శిక్షణ అందించాలని చెప్పారు.వివిజి రామ్–జి చట్టంపై ప్రతి సర్పంచ్, కార్యదర్శికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో చట్టబద్ధమైన పరిపాలనకు ఇది ఎంతో అవసరమని పేర్కొన్నారు.శిక్షణ కార్యక్రమాలకు సంబంధిత అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు విధిగా హాజరు కావాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని మంత్రి




హెచ్చరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, నీటి కొరత ఇతర సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గ్రామీణాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వెంకయ్య, మిషన్ భగీరథ ఎస్ ఈ చల్మారెడ్డి , మిషన్ భగీరథ ఈఈ సురేందర్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, మిషన్ భగీరథ డి ఈ సునీత , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 7 :**

నిజామాబాద్ జిల్లా, మోపాల్ మండలం, మంచిప్ప గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసి నాయకపోడ్ కుటుంబానికి చెందిన 8 సంవత్సరాల బాలుడు గుప్పల అశ్విన్ 4వ తరగతి విద్యార్థి గ్రామంలో బ్యాంక్ స్లాబ్ పై ఆడుకుంటూ ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా, వైద్య ఖర్చుల కోసం సుమారు రూ.3 లక్షల వరకు వ్యయం అయింది. అశ్విన్ తండ్రి సుమారు ఆరు సంవత్సరాల క్రితమే మృతి చెందగా, తల్లి లత కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండటంతో సహాయం అవసరమైంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలోని ఆదివాసి నాయకపోడ్ కులస్తులు ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూతనందించేందుకు ఏర్పాటు చేసిన నేను సైతం నా నాయకపోడ్ చేయూతకై వాట్సాప్ గ్రూపులో అశ్విన్ వివరాలను సభ్యులకు తెలియజేశారు. దీనికి స్పందించిన జిల్లాలోని కులస్తులు తమకు తోచిన విధంగా విరాళాలు అందించగా మొత్తం రూ.43,950 సమకూర్చి ఈ మొత్తాన్ని మంగళవారం ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్ ఆధ్వర్యంలో, మంచిప్ప గ్రామ పెద్దల సమక్షంలో అశ్విన్ తల్లి లతకు అందజేశారు. ఈ సందర్భంగా గాండ్ల రాంచందర్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన నేను సైతం నా నాయకపోడ్ చేయూతకై వాట్సాప్ గ్రూపులో సుమారు 500 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. గ్రూపులో సమాచారం అందిన వెంటనే సభ్యులు స్వచ్ఛందంగా స్పందించి తమకు తోచినంత మేర ఆర్థిక సహాయం అందిస్తున్నారని చెప్పారు. అశ్విన్ ప్రమాదానికి గురైన విషయం గ్రూపులో తెలియజేయగానే సభ్యులు స్పందించి రూ.43,950 విరాళాలు అందించారని, ఆ మొత్తాన్ని కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా, ఇప్పటివరకు నిజామాబాద్ జిల్లాలో ప్రమాదాలు, అనారోగ్యం, కుటుంబ పెద్దల మరణం వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఆదివాసి నాయకపోడ్ నిరుపేద కుటుంబాల్లో సుమారు 50 కుటుంబాలకు ఈ గ్రూపు ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకపోడ్ మోపాల్ మండల అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ, తమ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి అశ్విన్ చికిత్సకు భారీ మొత్తంలో ఖర్చు కావడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో నేను సైతం నా నాయకపోడ్ చేయూతకై వాట్సాప్ గ్రూపు ద్వారా అందిన సహాయం ఎంతో ఆదర్శప్రాయమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకపోడ్ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు మీనుగు నాగరాజ్, మోపాల్ మండల అధ్యక్షుడు శేఖర్, గ్రామ పెద్దలు గంగాధర్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ జూనియర్ కళాశాల వద్ద రిక్వెస్ట్ బస్టాండ్‌ను వెంటనే పూర్తి చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు : వేముల నాగరాజు



**మీడియా టుడే వలిగొండ జూలై : 07**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పెండింగ్‌లో ఉన్న రిక్వెస్ట్ బస్టాండ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం రోజు ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో కళాశాల వద్ద రిక్వెస్ట్ బస్టాండ్‌ను పరిశీలించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల నాగరాజు మాట్లాడుతూ, దాదాపు 12 సంవత్సరాల క్రితం మంజూరైన రిక్వెస్ట్ బస్టాండ్ ఇప్పటికీ పూర్తి కాకపోవడం దురదృష్టకరమన్నారు. వలిగొండ పట్టణానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విద్యార్థులు ప్రతిరోజూ నడుచుకుంటూ వెళ్లి రావాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారుకళాశాల సమయం ముగిసిన తర్వాత ఎండలు, వర్షాలను లెక్కచేయకుండా విద్యార్థులు కాలినడకనే పట్టణానికి చేరుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల వద్ద కనీసం ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు కూడా ఆగకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పేరుకు మాత్రమే రిక్వెస్ట్ బస్టాండ్ మంజూరై సంవత్సరాలు గడిచినా, నిర్మాణం పూర్తి కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ఈ సమస్యను పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, అప్పట్లో బస్టాండ్ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రిక్వెస్ట్ బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా ఆర్టీసీ అధికారులతో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రిక్వెస్ట్ బస్టాండ్ నిర్మాణ పనులను నెల రోజుల్లో ప్రారంభించకపోతే విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు భువనగిరి సాయి, ఉదయ్ కిరణ్ చరణ్, లోకేష్, నరేష్, మనోజ్, సన్య, హిమబిందు కృతిక, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పయ్యపల్లి గ్రామంలో ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూలై 7




గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఎలకపల్లి రమేష్ మాట్లాడుతూ జూలై 8 బుధవారం రోజు ఉదయం 9 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎన్ ఆర్ ఐ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష మెగా క్యాంపు నిర్వహించి కంటి లోపాలు ఉన్నవారికి ప్రముఖ హాస్పిటల్ హైదరాబాద్ వారి నేత్రాలయంలో కంటి పరీక్ష (శుక్లాలు) నిర్వహించి, అవసరం ఉన్న వారిని గుర్తించి వెంటనే హైదరాబాద్ కు ఉచిత బస్సు సౌకర్యం భోజన సదుపాయం కూడా కల్పించి తీసుకెళ్లి శాస్త్ర చికిత్స చేయించి మరుసటి రోజు ఉచిత రవాణా సదుపాయాలతో తీసుకురావడం జరుగుతుంది కావున గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు కంటి ఆపరేషన్ కు వచ్చేవారు ఆధార్ కార్డు రేషన్ కార్డు జిరాక్స్ ఫోన్ నెంబర్ తీసుకొని రాగలరని మనవి

# అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో ప్రజలందరికీ నాణ్యమైన చికిత్సలు అందించాలి అధికారులను ఆదేశించిన కలెక్టర్

నిర్మల్ కలెక్టరేట్ (మీడియా టుడే):జూలై 07, 2026



నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలో ప్రజలకు ప్రభుత్వాసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆసుపత్రులు, ఆరోగ్య ఉప కేంద్రాలు సహా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉంటూ చికిత్సలు అందించాలన్నారు. ఆసుపత్రుల్లో ఏవైనా వైద్య పరికరాలు అవసరం ఉన్నాయేమో అని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులతో ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని వివరించారు. అన్ని ఆసుపత్రుల్లో సరిపడినంత మంది వైద్యులు, సిబ్బంది ఉన్నారో అని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారి రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లు, స్వీట్ల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**- ఆరు ఆహార నమూనాల సేకరణ.. రెండు సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, జులై 7(మీడియా టుడే):



ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ఆహార భద్రత శాఖ మంగళవారం సుజాతనగర్‌లోని పలు హోటళ్లు, స్వీట్ల తయారీ, విక్రయ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఆహార భద్రత అధికారి శరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో పలు లోపాలు వెలుగుచూశాయి. తనిఖీల సందర్భంగా కొన్ని ఆహార వ్యాపార సంస్థలు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం తప్పనిసరిగా ఉండాల్సిన రిజిస్ట్రేషన్, లైసెన్సులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే రిజిస్ట్రేషన్, లైసెన్సులు పొందడంతో పాటు ఆహార భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాల నాణ్యతను నిర్ధారించేందుకు మూడు లీగల్ నమూనాలు, మూడు సర్వైలెన్స్ నమూనాలను సేకరించి రాష్ట్ర ఆహార పరీక్షా ప్రయోగశాలకు పంపించారు. పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాల్లో లోపాలు గుర్తించిన రెండు ఆహార వ్యాపార సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి శరత్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య రక్షణే శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఆహార వ్యాపార సంస్థ ఖీూూ× నిబంధనలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ లేదా లైసెన్సు కలిగి ఉండటంతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# ఈవీఎం గోదాం భద్రతపై కలెక్టర్ ఆకస్మిక తనకి

నాగర్ కర్నూల్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూలై 7):



నాగర్ కర్నూలు జిల్లాలో ఏవీఎం గోదాము జిల్లా కలెక్టర్ హేమంత్, కేశవ పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం పరిశీలించారు. భద్రత ఏర్పాట్లు సీసీటీవీ నిగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శ కాల మేరకు ఈవీఎం భద్రత ప్రమాణాల నిర్వహణపై ఆరా తీశారు. ఈవీఎంల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# నిజామాబాద్ మెడికల్ కళాశాల ఎదుట ఏఐటీయూసీ ధర్నా

## కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే డీఎంఈ ముట్టడిస్తాం




నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 07.

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో కార్మికులు మెడికల్ కళాశాల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వై.ఓ మయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ మెడికల్ కళాశాల,ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ,పేషంట్ కేర్ సిబ్బందికి సంబంధించిన వేతన సవరణ ఒప్పందం కాలపరిమితి ముగిసి సంవత్సరం అవుతున్న ఇప్పటికీ వేతనాలు పెరగకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వెంటనే కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడంతో పాటు పిఆర్సి ప్రకటించి కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రస్తుతం కార్మికులపై పని భారం పెరుగుతున్నందున కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 23 జాతీయ,పండుగ, ఆర్జిత సెలవులు ఇవ్వాలని ఈ నెల 9న కోఠిలోని డీఎంఈ కార్యాలయం ముట్టడి ఉన్నదని అప్పటికే సమస్య పరిష్కారం కాకపోతే సమ్మె నిర్వహించక తప్పదని అన్నారు. ఈ మేరకు ఎడి రమాదేవి కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్, యూనియన్ కోశాధికారి భాగ్యలక్ష్మి, నాయకులు కవిత, స్వరూప,భారతి, కవిత,వెంకటేష్, మరియు శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల ప్రజలకు ఎల్లవేళల వైద్యసేవలు అందుబాటులో ఉండాలి

**వన మహోత్సవం కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటాలి**

**విద్యార్థులకు ప్రభుత్వ బడుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

నిర్మల్: పెంబి మండలం మీడియా టుడే జూలై 07, 2026

నిర్మల్ జిల్లా పెంబి మండలంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆకస్మికంగా పర్యటించారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటలు వైద్యసేవలు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపీ కేంద్రం, మందుల గది, వివిధ విభాగాలు పరిశీలించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రోజువారీగా సగటున నమోదు అవుతున్న ఓపి వివరాలు, ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతి రికార్డును పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు, పాముకాటు కేసులు అధికంగా వచ్చే అవకాశం ఉందని, వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు త్రాగునీరు, కుర్చీలు అందుబాటులో ఉంచాలన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలు, వాటి ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెడ్పీఎస్ఎస్ పాఠశాలను పరిశీలించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. నాటిన మొక్కలను బాధ్యతగా రక్షించాలన్నారు. పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, వారి చదువుకు సంబంధించిన వివరాలు అడిగారు. ప్రతి రోజు తప్పనిసరిగా బడికి రావాలన్నారు. పాఠశాలకు హాజరుకాని విద్యార్థులను గుర్తించి, పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు. అనంతరం మందపల్లి గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఎస్ఐఆర్ ప్రక్రియను చూశారు. ఎన్యుమరేషన్ ఫాం లను ఆన్ లైన్ చేస్తున్న తీరు పరిశీలించారు. గడువులోగా ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని (కేజీబీవి) తనిఖీ చేశారు. అధికారులతో



మాట్లాడుతూ, విద్యార్థులు, అధ్యాపకుల మొత్తం సంఖ్య, హాజరైన వారి సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. పదవతరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, వారికి పుస్తకాలు అందించారా అని అడిగారు. ఇప్పటివరకు పూర్తయిన పాఠాల నుంచి విద్యార్థులకు ప్రశ్నలు అడిగారు. జవాబులు చెప్పిన విద్యార్థులకు పెన్నులు బహుమతిగా ఇచ్చారు. శ్రద్ధగా చదువుకోవాలని తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డిఈఓ భోజన్న తహసిల్దార్ లక్ష్మణ్, ఎంఈఓ రామ్ చందర్, ఎఫ్ఆర్ఓ కల్పనా దేవి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల "నిర్వహణలో నిర్లక్ష్యాశీ వహిస్తే ఊరుకోను"

**విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణలో జాడ్యానికి తావిస్తే కఠిన చర్యలు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టీకరణ - మునిపల్లి జ్యోతిబాపూలే కళాశాల ఆకస్మిక తనిఖీ**

నిజామాబాదు జులై 07 (మీడియా టుడే ప్రతినిధి):

వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కళాశాలల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. జక్రాన్పల్లి మండలం మునిపల్లిలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ జూనియర్/డిగ్రీ కళాశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, తరగతి గదులు తదితర వాటిని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, సదుపాయాల గురించి ఆరా తీశారు. వంట గది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ అపరిశుభ్రంగా ఉంది, ఈగలతో నిండి ఉండడాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత గురించి పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నందున, ఏజెన్సీని మార్చాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ముప్పిరిగొనే ప్రమాదం ఉన్నందున పరిశుభ్రత విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణలో రాజీ పడవద్దని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపిస్తూ, శుచి, శుభ్రతతో కూడిన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం బై.పీ.సీ తరగతి గదిని సందర్శించి, విద్యార్థినులతో భేటీ అయ్యారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ తదితర సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి, విద్యార్థినుల నుండి



సమాధానాలు రాబట్టారు. ప్రతిభ చూపిన బాలికలకు బహుమతులు అందించి ప్రోత్సహించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపాల్ అనూష తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

# జన్మదిన వేడుకలు టెన్త్ ఇంటర్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం



కోదాడ, జూలై 07 (మీడియా టుడే)–:

కోదాడ పట్టణం బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల తోపాటు టెన్త్ క్లాస్ ఇంటర్ విద్యార్థిని, విద్యార్థులకు ఘనంగా సన్మానం చేసిన కార్యక్రమంలో ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ గంధం బాలేంద్ర పాండు 34 వ వాటి కౌన్సిలర్‌లుపాల్గొని జెండా ఆవిష్కరణతో పాటు కేక్ కటింగ్ చేపట్టిన అనంతరం మాట్లాడుతూపద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి ఆత్మగౌరవ, విముక్తి కోసం 1994 జులై 7న ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించడం జరిగింది ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాట ఫలితంగా మాదిగ జాతి ఆత్మగౌరవం, హక్కులను మరియు మరియు 30 సం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ పథకం,వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లను సాధించి పెట్టడంతో పాటు సమాజంలోని ఉన్నటువంటి సబ్బండ వర్గాల ప్రజల సమస్యలపై పోరాటం చేసి వారికి అండగా ఉన్నటువంటి చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉన్నదని తెలుపుతూ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ 9 శాతాన్ని డ్రాప్ అవుట్ అయినవారు చదువుకుంటున్న మన జాతి బిడ్డలు ఉపయోగించుకొని ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ మందకృష్ణ మాదిగ ఉద్యమ పోరాటంలో జాతి ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు కుదుముల ప్రదీప్, కుదుముల చరణ్, ఏపూరి శ్రీజ, ఏపూరి శ్రీవిద్య, ఏపూరి వినయ్, ఏపూరి అఖిల్, కర్ల రాజేష్ తమ్ముడు కర్ల కమలాకర్ లను సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము మాదిగ, విహెచ్పిఎస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కర్ల కాంతారావు, గంధం పాండు , గుండెపంగు రమేష్, కాంపాటి పుల్లయ్య, కుదుముల లక్ష్మీనారాయణ, ఏపూరి సత్యరాజు, పంది లక్ష్మయ్య, అన్నెపాక మహేష్ , మరియు కర్ల రాజేష్ తల్లి కర్ల లలితమ్మ, ఏపూరి ఈశ్వరమ్మ ఏపూరి సైదమ్మ, రాయల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోంది

మర్కూక్ జులై 07(మీడియా టు డే )

రైతులకు పత్తి సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని,వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలనితెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వి.వెన్నెల అన్నారు. మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ కింద పత్తి విత్తనాల పంపిణీవ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ కార్యక్రమంలో భాగంగా మార్కుక్ మండలంలోని రైతులకు పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వి.వెన్నెల హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము మాట్లాడుతూ, పత్తి రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి, వ్యవసాయ శాఖ అధికారులు సూచించే యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అలాగే పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు, సమతుల్య ఎరువుల వినియోగం, క్షేత్రస్థాయి సలహాలను రైతులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆంక్ష రెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్ వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ మోహన్ తూప్రాన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత విటల్ రెడ్డి



మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల నర్సింలు వివిధ గ్రామాల సర్పంచులు వ్యవసాయ విస్తరణ అధికారులు విష్ణు, భాను శ్రీ, ప్రజాప్రతినిధులు,రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి పథకంతో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ



నిజామాబాదు జులై 7 (మీడియా టుడే ప్రతినిధి):

ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద నాక్ భవన్ లో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'ఇందిరా మహిళా శక్తి' (ఇందిరమ్మ మహిళా శక్తి) పథకం కింద నిజామాబాద్ జిల్లాలో అర్హులైన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం లో నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పాల్గొన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఉమారాణి , మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం ?1.02 కోట్ల వ్యయంతో 1,700 కుట్టు మిషన్లను పంపిణీ చేస్తుండగా, అందులో కేవలం నిజామాబాద్ అర్బన్ (పట్టణ) నియోజకవర్గానికి 500 కుట్టు మిషన్లను కేటాయించి అర్హులైన లబ్ధిదారులకు అందించారన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మైనారిటీ , నిరుపేద మహిళలు కుట్టుపని ద్వారా స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా స్థిరపడాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఉచిత కుట్టు మిషన్ల పంపిణీని చేపట్టిందని తెలిపారు. దీని నిర్వహణను నిజామాబాద్‌లోని ఎన్ఏసీ నాక్(చీూజ) సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని ఈ మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ పథకం కింద ఉచిత కుట్టు మిషన్ పొందాలనుకునే మహిళలు ఆన్‌లైన్ పోర్టల్ (tgobmms.cgg.gov.in) ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుదారులు 18 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. కుట్టుపనిలో శిక్షణ పొందిన సర్టిఫికేట్ (ట్రైనింగ్ సర్టిఫికేట్) తప్పనిసరి. వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో ?2 లక్షల కంటే తక్కువ ఉన్నవారే అర్హులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోజన్న, కరీం, కోఆప్షన్ సభ్యులు నరేంధర్ సింగ్, ఖైసర్, అంతరెడ్డి విజయపాల్ తదితరులు పాల్గొన్నారు.


# పశువైద్యశాలలో డాక్టర్ ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకు మరియు కుక్కలకు వ్యాక్సిలేజేషన్ ప్రోగ్రాం



ఈరోజు అశ్వరావుపేటలో పశు వైద్యశాలలో డాక్టర్ ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకు మరియు కుక్కలకు వ్యాక్సిలేజేషన్ ప్రోగ్రాం అశ్వరావుపేట లైన్స్ క్లబ్ వారి సహకారంతో జరిగినది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అశ్వరావుపేట అధ్యక్షులు లయన్ లక్కినేని నరేంద్రబాబు లయన్ కోటగిరి మోహన్ రావు లయన్ కొఠారిబ చలపతిరావు లయన్ దొబ్బుగుంట్ల దుర్గారావు లయన్ చీమకుర్తి వెంకటేశ్వరరావు గారు లయన్ మేడవరపు శ్రీనివాసరావు గారు పశు వైద్య సిబ్బంది నాగేంద్ర భవాని మేడం మరియు పాల్గొన్నారు విశేషంగా విశేషంగా అశ్వరావుపేటలో ఉన్నటువంటి 100 కి పైగా అనేక రకాల జాతుల డాగ్స్ వచ్చాయి మరియు అన్ని జంతువులు కి సంబంధించి వ్యాక్సినేజ్ చేసిన అందుబాటులో ఉంటుందని డాక్టర్ గారు చెప్పినారు మరియు లయన్స్ క్లబ్ వారు కూడా పల్లెటూర్లలో జంతువుల కోసం చేసే ప్రోగ్రామ్లో తమ వంతు సహకారం ఉంటుంది మందులకు కావలసినటువంటి సహాయం చేస్తామని తెలియజేసినారు

# సింగరేణి ఉద్యోగి ఆదృశ్యం.. కేసు నమోదు

**భూపాలపల్లి / గణపురం మీడియా టుడే జూలై 7**



గణపురంమండలం, చెల్పూర్ గ్రామ శివారు రామప్ప కాలనీకి చెందిన మేకల చిరంజీవి (30 సశీ ), తండ్రి రవీందర్, కులం ఎస్సీ మాదిగ, సింగరేణి ఉద్యోగి జూలై 5 రాత్రి సుమారు 09.00 గశీపరశురాం పల్లి ప్రాంతంలోని ఎస్‌సీసీఎల్ 8 ఇన్‌క్లైన్లో విధులకు వెళ్తున్నానని ఇంటి నుండి బయలుదేరి వెళ్లి, తిరిగి ఇంటికి రాలేదు.భార్య మేకల అశ్విని (28 సం) తన భర్త కోసం బంధువులు, స్నేహితులు తెలిసిన ప్రాంతాలలో గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. అలాగే ఆయన మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో, జులై 7 బుధవారం రోజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది.ఆచూకీ వివరాలు: మేకల చిరంజీవివయస్సు 30 సం గణపురం మండలంచెల్పూర్ గ్రామం నివాసం రామప్ప కాలనీ వృత్తి సింగరేణి ఉద్యోగిమేకల చిరంజీవి ఆచూకీ తెలిసిన వారు వెంటనే సమీప గణపురం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.


# గణపురం బిసి బాలికల హాస్టల్ లో అన్ని కులాల బాలికలను చేర్పించండి

## జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిర



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జులై 7:** జిల్లాలోని గణపురం మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలికల హాస్టల్లో అన్ని కులములకు చెందిన వారు బీసీ హాస్టల్ లో ప్రవేశం పొంది హాస్టల్ సీట్లు పొందాలన్నారు. మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే బాలికలు తమ విద్యార్హతను పెంపొందించుకునేందుకు బీసీ హాస్టల్లో బాలికలు చేరాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా ఒక ప్రకటనలో తెలిపారు. గణపురం మండలంలోని ఉండబడిన అన్ని కులాల బాలికలు హాస్టల్ ప్రవేశం కోసం ఆయా గ్రామ సర్పంచులు పాఠశాలల యాజమాన్యం బీసీ బాలికల హాస్టల్ ప్రవేశాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె తెలియజేశారు. కులాలకు అతీతంగా బిసి హాస్టల్ అభివృద్ధికి సహకరించడంతోపాటు అన్ని వర్గాల బాలికలకు హాస్టల్ విద్య ఎంతో బాసటగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. హాస్టల్ ప్రవేశాల కోసం బాలికలు తమ తల్లిదండ్రుల సహాయ సహకారాలు తీసుకొని ప్రవేశాలు పొందాలన్నారు. గణపురం మండలంలోని ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రధానోపాధ్యాయులు మండల విద్యా వనరుల శాఖ అధికారి బిసి హాస్టల్ అభివృద్ధికి సహకరించాలని, బీసీ హాస్టల్ లో బాలికల విద్యకు ప్రతి ఒక్కరు సహకారాలు అందించి తోడ్పాటుగా ఉండాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా ప్రకటనలో తెలియజేశారు.

# ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు



**రాయికల్-మీడియా టుడే-జూలై 7:**
విద్యార్థులు ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చుని పడాల భీమయ్య అన్నారు. రాయికల్ పట్టణానికి చెందిన ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పడాల తిరుపతి తండ్రి పడాల భీమయ్య మంగళవారం ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులకు దాదాపు ఐదు వేల రూపాయల విలువైన నోట్ బుక్ లను విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు చాలామంది ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించారని వారిని స్ఫూర్తిగా తీసుకుని బాగా చదవాలని సూచించారు. భీమయ్యను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, చెరుకు మహేశ్వర శర్మ, తరంగిణి, రమేష్, రాజమహ్మద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# శీతల భవాని వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 7:**
రాయికల్ మండలము చింతలూరు గ్రామంలో బంజారా గిరిజనులు మంగళవారం సాంప్రదాయ పండగ అయిన శీతల భవాని వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ వనిత రమేష్ మాట్లాడుతూ ప్రతియేట పెద్దపూస మొదటి మంగళవారం రోజున ఈ పండుగను జరుపుకుంటారని... వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని పశువులకు ఎటువంటి రోగాలు రాకుండా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ శీతల భవాని మాతను కొలుచుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపురావు నాయక్ రెడ్డి నాయక్, రాజు, శ్రీనివాస్, సురేందర్, గంగాధర్, తిరుపతి, బలరాం, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి విద్యార్థుల "ఫీజు రీయింబర్స్‌మెంట్" వెంటనే విడుదల చేయాలి

**విద్యార్థుల చేతిలో పుస్తకం ఉండాలి... ఫీజు బకాయిల నోటీసు కాదు.**

**బీజేపీ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ దినేష్ పటేల్ కులాచారి**



**నిజామాబాదు జులై 7 (మీడియా టుడే ప్రతినిధి):** ఇందూరు నగరంలోని రాష్ట్ర పతి రోడ్ లో గల బాపూజీ వచనాలయంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిల విడుదలపై బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇందూరు అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి హాజరైనారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు ?8,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో పాటు, మరో ?2,500 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫీజులు చెల్లించలేక చదువులు మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ఆలస్యం చేయడం వల్ల విద్యార్థులు, వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా, రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలు అమలు కాలేదని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి, నిరుద్యోగ భృతి హామీని కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందిఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు , విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించ కపోతే బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి భారీ ఉద్యమాలు చేపడతామని, త్వరలోనే పోరాట కార్యాచరణను ప్రకటిస్తామని నాయకులు హెచ్చరించారు. 'విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు బలికాకూడదు... ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి. లేకపోతే ప్రతి విద్యార్థి పక్షాన బీజేవైఎం, బీజేపీ రోడ్లపైకి వచ్చి పోరాడతాయి" అని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో బీజేవైఎం తెలంగాణ కో కోశాధికారి ఆమంద్ విజయ్ కృష్ణ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ కార్పొరేటర్లు దాంపల్లి జ్యోతి, పంచారెడ్డి అనిత, బంటు రాము,బెల్లల్ శశాంక్, సత్యపాల్, వినోద్ రెడ్డి, ఇందూరు సుధా, బీజేపీ నాయకులు మాస్టర్ శంకర్, ఆనంద్ రెడ్డి,గిరిబాబు,బీజేవైఎం నాయకులు విపుల్ రావు, రాజ్ గణేష్, రాకేష్, నిరుద్యోగ యువత పాల్గొన్నారు

# గణప సముద్రం రిజర్వాయర్లో 2026 జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు చేపలు పట్టడం పై నిషేధం విధించారు

**జిల్లా మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 7** :గణప సముద్రం రిజర్వాయర్ పరిధిలో 2026 సంవత్సరం జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు వరదల నేపథ్యంలో చేపల పట్టడంపై ప్రత్యేక నియంత్రణలు అమల్లో ఉంటాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి వై. విజయ్ కుమార్ తెలిపారు.జిల్లా మత్స్యశాఖ అధికారి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా లోని జలాశయాల పరిధిలో వరదల కారణంగా చేపల వనరుల సంరక్షణ, చేప పిల్లల అభివృద్ధి మరియు మత్స్య సంపద పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు జూలై 1 నుంచి ఆగస్టు 31, 2026 వరకు రెండు నెలల పాటు గోదావరి జలాశయంలో చేపల వేట, చేప పిల్లల సేకరణ,రవాణా మరియు విక్రయాలపై నిషేధం విధించినట్లు తెలిపారు.ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై తెలంగాణ ఇన్‌ల్యాండ్ ఫిషరీస్ చట్టం--1976 మరియు సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే, సంబంధిత అధికారులు, మత్స్యకార సహకార సంఘాలు, గ్రామస్థులు ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేసి చేపల వనరుల సంరక్షణకు సహకరించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి విజ్ఞప్తి చేశారు. వరదల అనంతరం చేపల ఉత్పత్తి పెరిగి మత్స్యకారులకు దీర్ఘకాలంలో అధిక ప్రయోజనం చేకూరేలా ఈ చర్యలు దోహదపడతాయని తెలిపారు.

# చౌడాపూర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**కుల్కచర్ల/చౌడాపూర్, (మీడియా టుడే)07:**
చౌడాపూర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు.
మంగళ వారంనాడు ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ,మందకృష్ణమాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.. ప్రజా సమస్యల పైన 32 సంవత్సరాలుగా ఎంఆర్పిఎస్ మందకృష్ణమాదిగ నాయకత్వంలో సమాజానికి సేవ చేస్తున్నాం భవిష్యత్తులో కూడా ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రతి సమస్య పైన ప్రజా ఉద్యమాలు చేపడుతుంది, సమాజం మద్దతు కూడా ఈ ఉద్యమానికి మెండుగా అందించాలని సమాజానికి మేం విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.అనంతరం మందకృష్ణమాదిగ జన్మదినం సందర్మంభంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పరిగి నవీన్ కుమార్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగుళ్ళపల్లి మొగులయ్య,మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు . ఎల్పటి అశోక్ కుమార్ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సలీం, చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు చెన్నయ్య, చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల ప్రధాన కార్యదర్శి కోస్గికుమార్ , అంబేద్కర్ సంఘాల సలహాదారులు తిరుపతయ్య, గోవర్ధన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మొగుళ్లపల్లి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



**నిర్మల్ అర్బన్:( మీడియా టుడే) జూలై 07, 2026** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో చేపట్టనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ వివరాలను సమగ్రంగా వివరించారు. ఇప్పటికే బూత్ లెవెల్ అధికారుల (బిఎల్ఓ ల) ద్వారా ఎన్యుమరేషన్ ఫాం ల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ఓటర్లు నింపిన వివరాలతో కూడిన ఎన్యుమరేషన్ ఫారం లు జూలై 24 తేదీ వరకు తిరిగి తీసుకుంటారు అని వివరించారు. ప్రస్తుతం ఎన్యుమరేషన్ ఫాం ల స్వీకరణ, డిజిటలీకరణ ప్రక్రియ కూడా కొనసాగుతుందన్నారు. గడువులోగా డిజిటలీకరణ పూర్తి చేస్తామన్నారు. అర్హులైన ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా, పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నారు. ప్రతి బుధవారం ఈఆర్వోల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సందర్భంగా లేవనెత్తిన అంశాలను కలెక్టర్ వివరించారు. ప్రజల్లో మరింత అవగాహన కలిగేలా ఆటోల ద్వారా టామ్ టామ్ చేసి ప్రచారం కల్పిస్తామని తెలిపారు. హెల్ప్ డెస్క్ ల ద్వారా ఓటర్లకు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓలు దేవీదాస్, మోహన్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యమా... వేదనా

**సిరంజిలు లేవు... ఆపరేషన్ కత్తులు లేవు- బయట కొనుక్కురండి అంటూ రోగుల ఆవేదన**


**ఆపరేషన్ థియేటర్లో పరికరాలు లేవు అంటూ రోగులను వెనక్కి పంపిస్తున్న వైనం**

**కొత్తగూడెం : జులై 7 వినోద్ మీడియా టుడే**
పేదలకు ఉచిత వైద్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో కొందరు సిబ్బంది తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే వైద్యం లభిస్తుందనే నమ్మకంతో వచ్చిన రోగులకు, "సిరంజిలు లేవు... బయట కొనుక్కురండి", "ఆపరేషన్‌కు కావాల్సిన కత్తులు లేవు" అనే సమాధానాలు ఎదురవుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆపరేషన్ థియేటర్ వరకు తీసుకెళ్లిన ఓ వృద్ధురాలిని, అవసరమైన పరికరాలు లేవని చెప్పి మళ్లీ బయటకు పంపించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అప్పటికే నొప్పితో విలవిల్లాడుతున్న ఆ వృద్ధురాలు తీవ్ర వేదన అనుభవించిందని వారు చెబుతున్నారు.అంతేకాదు, ప్రతి చిన్న వస్తువుకూ డబ్బులు అడుగుతున్నారని, ఇవ్వకపోతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని, నర్సులు దురుసుగా మాట్లాడుతు న్నారని పలువురు రోగులు ఆరోపించారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ఆసుపత్రిలో ఇలాంటి పరిస్థితులు ఉండడం దారుణమని స్థానికులు మండిపడుతున్నారు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ వైద్య సేవలను బలోపేతం చేస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం కనీస సిరంజిలు, శస్త్రచికిత్స పరికరాలు కూడా లేకపోవడం వెనుక అసలు కారణమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది పరికరాల కొరతా? లేక నిర్వహణ వైఫల్యమా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి .జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తుకారం రాథోడ్ తక్షణమే ఆసుపత్రిని తనిఖీ చేసి, ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురా వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన ఆలేరు కాంగ్రెసు పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ బాబా**



**మీడియా టుడే, జూలై07/ఆలేరు ఆర్సీ:** యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డికి" జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు కాంగ్రెసు పార్టీ మైనారిటీ సేల్ అధ్యక్షుడు ఎండీ బాబా. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మధురమైన ఇలాంటి రోజులు మరెన్నో మీ జీవితంలో అంతులేని ఆనందాలను, అవధులులేని సంతోషాలను, ఆయురారోగ్యాలను, అష్టఐశ్వర్యలను ,తేవాలని కోరుకుంటు న్నాననీ రాజకీయ రంగానా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికై నిరంతరం పాటుపడే మీకు, ప్రతి పనిలో విజయలక్ష్మి మిమ్ములను ఆశీర్వదించాలని ఆశిస్తున్నాను. రాజకీయరంగంలో మరిన్ని పదవులు, సత్కారలు లభించాలని కోరుతున్నాను. ఆ దేవుని దయవలన మీరు, మీ కుటుంబం నిండు నూరేళ్ల పీడిత, తాడిత, పేద ప్రజల అభివృద్ధికి పాటుపడే శక్తి-సామార్థ్యాలు కలుగచేయాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. మరియు సంతోషంగా, మనశాంతితో జీవించాలని వేడుతున్నాను. మరొక్కసారి మీకు" పుట్టినరోజు శుభాకాంక్షలు "తెలుపుతు."జీవించండి అక్కయ్య వెయ్యేళ్ళు జీవించండి అని తెలిపిన ఆలేరు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ బాబా.

# బాలామృతం నూతన ప్లాంట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- గర్భిణులు, చిన్నారుల పోషకాహారానికి ప్రభుత్వం పెద్దపీట: సీఎం
- మహిళా సాధికారత, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి



**ఉప్పల్, జూలై 7 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ ఫుడ్స్ ఆధ్వర్యంలో నాచారంలోని బాలామృతం నూతన ప్లాంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం బాలామృతం ఉత్పత్తి, ప్యాకింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్, టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఆనాడు ఇందిరా గాంధీ మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రారంభించిన కార్యక్రమం నేడు పెద్ద పరిశ్రమగా అభివృద్ధి చెందిందన్నారు. అదే స్ఫూర్తితో బాలామృతం నూతన ప్లాంట్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. రెండు కోట్లకు పైగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నామని చెప్పారు. అలాగే వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేయడంతో పాటు వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును మహిళలకే అప్పగించినట్లు తెలిపారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఆ దిశగా పలు సంక్షేమ, ఆర్థిక సాధికారత కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 3 కోట్ల 28 లక్షల మంది ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. పట్టణ పేదల కోసం లక్ష ఇళ్ల నిర్మాణ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గర్భిణులు, చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని బాలామృతం నూతన ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని, ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద విద్యార్థులు ఆకలితో ఉండకుండా ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజన సౌకర్యాన్నికల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఆరోగ్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇది ఖర్చు కాదని, రాష్ట్ర భవిష్యత్తుపై పెట్టుబడిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాదు, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని చదువుల్లో రాణించాలి

## మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 7:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలయ్య ట్రస్ట్ ఫౌండేషన్ సౌజన్యంతో, ఖాజాగూడ సీనియర్ నాయకులు సుధాకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగామాట్లాడుతూ, విద్యార్థులు విద్యనే ఆయుధంగా భావించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని చదువుల్లో రాణించి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారుప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రమైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, డిజిటల్ విద్య వంటి అన్ని సౌకర్యాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులువిద్యార్థులపట్ల బాధ్యతతో వ్యవహరించాలని, బోధనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయాలని, విద్యార్థులను క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్య వైపు నడిపించాలని కోరారు. పేద విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం బాలయ్య ట్రస్ట్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను అందజేసి,బాగా చదివి తల్లిదండ్రులకు,పాఠశాలకు , గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యాభివృద్ధికి తమ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్. వెంకటయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్,సుధాకర్, అరుణ్ గౌడ్,రాజేష్, వినయ్, కృష్ణ, సాయి, రాజు, బాలకృష్ణ, దినకర్, భారతమ్మ, నిర్మలమ్మ, సుమన్,ప్రజాప్రతినిధులు, ఖజాగుడ గ్రామస్తులు ఉపాధ్యాయులు, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉచిత ఆరోగ్య శిబిరం

## బాలవికాస సేవలను కొనియాడిన గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్

**పెద్దవంగర జులై 7-** పెద్దవంగరలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం150 మందికి పరీక్షలు, ఉచిత మందుల పంపిణీపెద్దవంగర, జూలై 07 (ప్రజా ప్రతిభ):సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాలవికాస సంస్థ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని పెద్దవంగర గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ కొనియాడారు. మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో, తొర్రూరు మెడికేర్ హాస్పటల్ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇలాంటి ఉచిత శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ శిబిరంలో మెడికేర్ హాస్పటల్ వైద్యులు డా. కోట నరేష్, రాము ఆధ్వర్యంలో సుమారు 150 మంది రోగులకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలవికాస సెంటర్ మేనేజర్ వై. రమా మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాల కోసం బాలవికాస ఆధ్వర్యంలో ఒక వాటర్ ప్లాంటును కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఉపసర్పంచ్ అనపురం వినోద్ కుమార్, కార్యదర్శి ఏ.వెంకన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమంలో బాలవికాస కో-ఆర్డినేటర్లు జి.శైలజ, ఎం.శోభ, బి.రజిత మరియు గ్రామ ప్రజలు, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మాదిగ గుండె చప్పుడు ఎమ్మార్పీఎస్

- 32 వసంతాల సంబురం - మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలు

ఘనంగా నిర్వహించిన . ఎమ్మార్పీఎస్ మండల నాయకులు



**పెద్దవంగర, జూలై 07:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని, సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ డా. మందకృష్ణ మాదిగ గారి 61వ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, కొబ్బరికాయలు కొట్టి, కార్యకర్తలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి ధరావత్ అరవింద్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, సామాజిక న్యాయం, మాదిగ హక్కుల సాధన కోసం 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మందకృష్ణ మాదిగ గారు ఎమ్మార్పీఎస్‌ను స్థాపించారు. ఆయన 32 ఏళ్ల అవిరళ పోరాట ఫలితంగానే నేడు ఆరోగ్యశ్రీ, పింఛన్లు, చిన్నారులకు ఉచిత గుండె శస్త్రచికిత్సలు అమలవుతున్నాయి అని తెలిపారు. ప్రతి గ్రామంలో జూలై 7న ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసి, మందకృష్ణ మాదిగ గారి జన్మదినాన్ని నిర్వహించి, ఆయన పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దంతాలపల్లి ఉపేందర్, రాంపాక కిరణ్, జలగం శ్రీనివాస్, చింతల ఐలయ్య, జలగం జంపయ్య, జలగం మహేందర్, చెడుపాక యాకస్వామి, చిలుక సిద్దు, జలగం మల్లేష్, చిలుక శ్రీహరి, ఎర్ర రమేష్, చింతల వెంకటేష్, మచ్చ అజయ్, చుంచు బాబు తదితరులు పాల్గొన్నారు

# శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే పంట దిగుబడులు పెరుగుతుంది



**రాయికల్- మీడియా టుడే-జూలై 7:** శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే మామిడి దిగుబడి పెరుగుతుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి కట్ట లత సూచించారు. రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మామిడి సాగుపై మంగళవారం జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా దిగుబడులు గణనీయంగా పెంచుకోవచ్చుని....పంట కోత పూర్తయిన 15 రోజుల తర్వాత నుంచి జూలై నెలాఖరు వరకు కొమ్మల కత్తిరింపులు చేపట్టాలని, తోట మధ్యలో నిలబడినప్పుడు సూర్యరశ్మి 50 శాతం మేర నేలపై పడేలా చెట్లను తీర్చిదిద్దాలని తెలిపారు. కత్తులు, గొడ్డళ్లు కాకుండా రంపంతోనే కత్తిరింపులు చేయాలని, అనంతరం కత్తిరించిన భాగాలపై బోర్డో పేస్ట్ పూయాలని... కాండం పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. క్లోరోపైరిఫాస్ కలిపి కాండంపై పిచికారీ చేయాలని... బిందు సేద్యం ద్వారా నీటి యాజమాన్యం చేపట్టాలని, ప్రతి చెట్టుకు ఒకటి లేదా రెండు డ్రిప్ లైన్లను చెట్టు నుంచి ఐదు అడుగుల దూరంలో ఏర్పాటు చేసి అవసరమైన మేర నీటిని అందించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 7:** రాయికల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఆవిష్కరించి, ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమాన హక్కులు, ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతరం పోరాటం చేస్తోందని...ఉద్యమ ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్, మారంపెల్లి సాయికుమార్, లింగంపల్లి సుభాష్, లింగంపల్లి రాజేష్, లక్ష్మీనర్సయ్య, ధోనకంటి రాజేందర్, లింగంపల్లి గంగాధర్, అగ్గిమల్ల రాంప్రసాద్, సుంకె గంగరాజం, మారంపెల్లి గంగాధర్, బొమ్మెన ప్రకాష్, కండ్లపెల్లి శేఖర్, నల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖులకు సన్మానం



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జులై 7:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి మియాపూర్ న్యూ కాలనీ మార్కెట్ ఏర్పాటుకు సహకరించినందుకు గాను కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు స్థానిక ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ని ,రవికుమార్ యాదవ్ ని ఆహ్వానించి పేద ప్రజలకు అండగా నిలిచినందుకు వారి ఇరువురిని సన్మానించారు. మీరు ఏ ఒక్కరికి భయపడకుండా నిశ్చింతగా, నిర్భయంగా మీరు మార్కెట్ ను నిర్వహించుకోవచ్చునని దళారులకు, కబ్జా దారులకు భయపడే ప్రసక్తి లేదని, అవసరమైతే పార్లమెంటులో మాట్లాడి మోడల్ మార్కెట్ యార్డ్ కింద ఈ ల్యాండ్ ను సాంక్షన్ చేపిస్తానని ఎంపీ తెలిపారు. పేద ప్రజల తరపున అధికారులతో చర్చించి మార్కెట్ నిర్వహించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారికంగా పర్మిషన్స్ వచ్చే విధంగా చొరవ చూపిన స్థానిక ఎంపీ కి స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులకు రవి కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు ఖాజా బాషా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, అడ్వకేట్ కిషోర్ యాదవ్,లక్ష్మణ్ ముదిరాజ్ ,గణేష్ ముదిరాజ్, పవన్ యాదవ్, నాగులు, పట్టాభిరామ్,శివ భాష, రాము మొదలవారు పాల్గొన్నారు

# రైతులు ఐకమత్యంగా ఉండాలి

## మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

**కేసముద్రం, జూలై 7:** రైతులు ఐకమత్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సూచించారు. నర్సింహులపేట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన అన్నదాత పొదుపు మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులు సహకార సంఘంగా ఏర్పడడం ద్వారా ప్రభుత్వం అందించే పథకాలు, రాయితీలను సులభంగా పొందవచ్చని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి దిగుబడులుపెంచుకోవాలని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల సాగు చేపడితే మంచి ధరలు లభించే అవకాశాలు ఉంటాయని చెప్పారు.